


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

బుధవారం 14 జనవరి 2026

పేజీలు - 08


# నేటి నుంచి సంక్రాంతి సంబరాలు



- భోగి భాగ్యాలు
- లోగిళ్లలో రంగవల్లులు
- వాకిళ్లలో గొబ్బెమ్మలు
- హరిదాసుల కీర్తనలు
- గంగిరెద్దుల ఆటలు
- ఇల్లంతా సందడి

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** తెలుగువారి మూడు రోజుల పండగ సంక్రాంతి, తెలుగు లోగిళ్ళలో రంగవల్లులతో, కొత్త అల్లుళ్లతో, బంధుమిత్రులతో కలకలలాడుతూ ఉంటుంది. ఈ మూడు రోజుల పండగ జగత్ పాలకులు సూర్యభగవానుడు మకర రాశి నందు ప్రవేశించి మకర సంక్రమణం జరుగుతుంది. కావున మకర సంక్రాంతి పండుగ రోజు వచ్చే పండుగ భోగి. తెలుగు వారికి ఉన్న ప్రధాన పండుగలో ఒకటి దసరా తరువాత అంతటి ప్రాముఖ్యత ఉన్న పెద్ద పండుగ మకర సంక్రాంతి పర్వదినం. మూడు రోజులపాటు సాగే సంక్రాంతి పండుగకు రైతన్నలు సాగు చేసిన పంట ధాన్యం ఇల్లు చేరుతుంది. ఇంటిల్లిపాది కొత్త బట్టలతో కొత్త అల్లుళ్లతో ఆడపడుచులతో పిల్లలతో సంబరంగా జరుపుకునే పండుగ ఏ ఇంటి ముంగిట చూసినా రంగు రంగుల రంగవల్లులు ఇంటి గడపలకు మామిడి తోరణాలు పిల్లల చేతిలో పతంగులే కనిపిస్తాయి. పండుగ 10 రోజుల నుండి గంగిరెద్దుల ఆటలు యువతుల గొబ్బి పాటలతో గ్రామీణ ప్రాంతాల్లో సంక్రాంతి పండుగ సంతరించుకుంటుంది. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకు ఒక ప్రాధాన్యం ఉంది, దీనికి భోగి పర్వం అని పేరు, అయితే భోగం అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవం ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతాము దానిని భోగం అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం ఒక్కొక్కరికి ఒక్కొక్క ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంలో విసుగు కలిగితే మరో విషయం లభించాలని కానీ ఏది లభిస్తే మరి ఇంకేది కావాలని అనిపించిందో ఏది పరిపూర్ణమైన ఆనందము అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యమవుతుంది. అందుకే యోగులే బోవులు కాగలరు. అలాంటి దివ్య భోగం అమ్మ గోదావరి ఆండాలమ్మ పొందినది పరమాత్మ ప్రాప్తి రంగనాథుని చేపట్టినది రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. ఆకలి ఆనందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక నేడు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయపరంగా నిర్వహించే వారిని చెబుతారు. సరిగ్గా ఈరోజుతో ధనుర్మాసం పూర్తి అవుతుంది తర్వాత మకర మాసం వస్తున్నది సౌర మాసం ప్రకారం ఈ ధనుర్మాస వర్తమంతా ఈరోజు పూర్తి జరిగి దాని ..మిగతా 2పేజీలో

## ప్రతి బాధితున్ని ఆదుకోవడమే లక్ష్యం

### రూ. 5,25,670 ల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడే పేదలకు అండగా ఉండాలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.మంగళవారం రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో అనారోగ్య సమస్యలు,ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా చేయూత కోసం సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలను ఆదుకోవడంలో ముందు ఉంటుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. రాజంపేట మండలం,పలు గ్రామాలలో పర్యటిస్తూ 5,25,670 రూపాయల చెక్కులను 7 మంది లబ్ధిదారులకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు లబ్ధిదారుల ఇండ్ల వద్దనే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేద ప్రజల ఆరోగ్య సమస్యల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరంతరం

## గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

### 2 కిలోల గంజాయి, 3 సెల్ ఫోన్లు స్వాధీనం



**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని రూరల్ పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టుకు సంబంధించి సీఐ రవి నాయక్, ఎస్ఐ మధు రామచంద్రుడు మంగళవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషనులో నిందితులను అరెస్ట్ చూపుతూ మీడియాకు వివరాలు వెల్లడించారు. కురబలకోట మండలం, ముదివేడు ఎస్ఐ మధురామచంద్రుడుకి అందిన రహస్య సమాచారంపై కురబలకోట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నాగలరాళ్ళ వద్దకు సోమవారం సాయంత్రం ఎస్ఐ,సిబ్బందితో వెళ్లి దాడులు జరిపి ముగ్గురిని పట్టుకున్నట్లు తెలిపారు.వారి వద్ద నుండి 2 కిలోల గంజాయి సీజ్ చేసి,మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని ఎన్.డి పిఎస్ యాక్టుపై కేసు నమోదు చేశామన్నారు.అరకకు చెందిన ప్రధాన ముద్దాయి వద్ద మదనపల్లె పట్టణం గొల్లపల్లెకు చెందిన మరో ముద్దాయి హెూల్ సేల్‌గా గంజాయిని తీసుకొచ్చి ఇక్కడ కొంత మందికి విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు.గొల్లపల్లికి చెందిన వ్యక్తి వద్ద నుంచి పట్టణంలోని మేదర్‌వీధికి చెందిన తరుణ్,కురబలకోట మండలం,తెట్టు గ్రామం చింతమాకులపల్లికు చెందిన టి.నాగరాజ, మదనపల్లి పట్టణం రామారావు కాలనీకి చెందిన సయ్యద్ వలిలు కొనుగోలు చేసి వాటిని 10 గ్రాముల ప్యాకెట్లు చేసి ముఖ్యంగా యువత, విద్యార్థులకు విక్రయించేవారని తెలిపారు.గొల్లపల్లిలో కొనుగోలు చేసిన రెండు కిలోల సరుకును కురబలకోట ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోని నాగలరాళ్ల వద్ద ముగ్గురు వ్యక్తులు తరుణ్,నాగరాజ, ..మిగతా 2పేజీలో




## 12వ మఠాధిపతిగా... వెంకటాద్రి స్వామి

### నాలుగేళ్లుగా సాగిన మఠాధిపతి వ్యవహారం

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** గత నాలుగేళ్లుగా కొనసాగిన బ్రహ్మంగారి మఠం మఠాధిపతి వ్యవహారం కొలిక్కి వచ్చింది. బ్రహ్మంగారి మఠం 12 మఠాధిపతిగా వెంకటాద్రి స్వామి నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు దీంతో ఆయన మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు బాధ్యతలు స్వీకరించారు. నాలుగేళ్ల క్రితం మఠాధిపతి వసంత వెంకటేశ్వర స్వామి శివైక్యం పొందటంతో మఠాధిపత్యం కోసం చిన్న భార్య కుమారుడు గోవిందస్వామి పెద్ద భార్య కుమారుడు వెంకటాద్రి స్వామి తమకంటే తమకు మఠాధిపతి కావాలంటూ వివిధ కోర్టుల దాకా వెళ్లారు. కోర్టు ఈ వ్యవహారాన్ని ఆరు వారాల్లో తేల్చాలంటూ ..వార్త 2వ పేజీలో

## నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

ఫలితంగాద అమ్మవారు స్వామి అనుగ్రహాన్ని పొందినది. భోగి మంటలు చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి ఇంటి ముందర పనికిరాని మండల వాటిని ఉంచి తెల్లవారుజామున మంటలు వేసి చలికాచుకుంటారు. ఈ మంటలనే భోగిమంటలు అంటారు. భోగి పండుగ రోజు పిల్లలపై రేగుపండ్లు పోసి ఆశీర్వదిస్తే, ఈ ఆశీర్వాదాన్ని శ్రీమన్నారాయణ ఆశీస్సులుగా భావిస్తారు. సందడినంత మోసుకు వచ్చేది ఈ భోగి పండుగ, మకర సంక్రాంతి పర్వదినంలో ముఖ్యమైన పండుగ సంక్రాంతి. సూర్యుడు ధనుర్రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే రోజు మకర సంక్రాంతి వస్తుందని ప్రతీక. ప్రతి ఒక్కరూ వేకువ జామున లేచి తలంచి స్నానాలు చేసి, కొత్త బట్టలతో, ఇంటి ముందర రంగుల ముగ్గులు వేసి, ముగ్గుల మధ్యన గొబ్బెమ్మలు ఉంచి ఇష్టదైవం దర్శించుకుని సుఖాలు కలగాలని వేడుకుంటారు. పిండి వంటలతో బంధువుల పలకరింపులతో గ్రామాలలో సంక్రాంతి సందడి కనువిందు చేస్తుంది. కనుమ పండుగ మూడో రోజు పశువుల పాకలు కళకళలాడతాయి. ఉదయాన్నే పాకల్లో పశువులను నీటితో కడిగి కొమ్ములకు రంగులు వేసి అలంకరిస్తారు. గోవులను పసుపు కుంకుమలతో పూజిస్తారు. కనుమ పండుగతో సంక్రాంతి పండుగ మొత్తం ముగిస్తుంది. ఇతర దేశాల్లో స్థిరపడిన వారు కూడా ఈ పండుగకు సొంత ఊర్లకు విచ్చేసి ఎంతో ఆనందంగా చిన్ననాటి స్నేహితుల పలకరింపులతో ఎంతో ఆనందంగా చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సంక్రాంతి పర్వదినాన్ని మూడు రోజులపాటు బంధుమిత్రులతో కలిసి ఆనందంగా నిర్వహించుకుంటారు.

## ప్రతి బాధితున్ని ఆదుకోవడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



ఆర్థిక సహాయం చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అదేవిధంగా అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశమనాన్నిస్తుందని చమర్తి తెలియజేశారు. అంతకముందు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న వెంటనే ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి బాధితుని ఆదుకోవడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సయ్యద్ వలి చిన్న ప్యాకెట్‌లలోకి మార్చుకుంటుండగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. విచారణ అనంతరం ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించామని సీఐ తెలిపారు. కాగా నిందితులను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మధురామ చంద్రుడు,ఐడి పోలీసులు ప్రసాద్,వెంకటేష్,చక్రి తదితరులను సిఐ అభినందించి,రివార్డులకు ఎస్పీకి రెకమండ్ చేశారు.

## 12వ మఠాధిపతిగా వెంకటాద్రి స్వామి

(మొదటి పేజీ తరువాయి)



ఈమధ్య ధార్మిక పరిషత్‌కు అప్పగించింది దీంతో రెండు మూడు దఫాలుగా వివిధ రకాల మార్గాల ద్వారా కందిమల్లాయపల్లె పుర ప్రజలు బ్రహ్మంగారి భక్తులతో చర్చించిన ధార్మిక పరిషత్ వెంకటాద్రి స్వామి నియామకాన్ని ఖరారు చేశారు దేవాదాయ శాఖ ఉత్తర్వులకు అనుగుణంగా సాయంత్రం ఐదు గంటలకు మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి నూతన మఠాధిపతి వెంకటాద్రి స్వామి చేత సంతకం చేయించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ ఆచారి బ్రహ్మంగారిమఠం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెరువు పల్లె ప్రతాపచారి గౌరవాధ్యక్షుడు విశ్వరూప చారి నాయకులు శ్రీనివాస్ రెడ్డి పోల్ రెడ్డి పాటు పుర ప్రముఖులు పాల్గొన్నారు. మఠం ప్రాంగణంలో ఎస్ఐ శివప్రసాద్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు..

# పూర్తికాని విశ్వనాధపురం ఆర్.యు.బి.

### పాత రైల్వే వంతెన వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్

### త్వరితగతిన ఆర్.యు.బి పూర్తి చేయాలని కోరుతున్న స్థానికులు

### జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని విన్నపం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ఎర్రముక్కపల్లి కూడలి నుంచి మామిళ్ళపల్లి, అంగడి వీధి, సాయి ప్రతాప్ నగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే నూతన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో పాత ఆర్.యు.బి నుంచి స్థానికులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. అయితే గతంలో నూతన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు చేస్తుండడంతో పాత ఆర్.యు.బి వద్ద కడ్డీలు నాటి కేవలం ద్విచక్ర వాహనాలకు మాత్రమే దారి ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కడ్డీలు తొలగించి ప్రక్కన దారిని వెడల్పు చేయడంతో కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళుతున్నాయి. ఈ మార్గం గుండా కార్లు, ఆటోలు, వచ్చే సమయంలో ఇక్కడ నిత్యం ట్రాఫిక్ జామ్ షరా మామూలుగా మారింది. ద్విచక్ర వాహనాలకు దారి లేకుండా పోతుంది. ఒకేసారి రెండువైపుల నుంచి ఆటోలు లేదా కార్లు వస్తే ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు విధుల నిమిత్తం వెళ్లాల్సినవారు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తెలుగు గంగ ప్రాజెక్ట్ కార్యాలయానికి వెళ్లాలంటే ఇదే మార్గం గుండా వెళ్లాలి. దీంతో అక్కడ పని చేసే ఉద్యోగులు విధులకు ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భాకరాపేట, విశ్వనాధపురం చెందిన స్థానికులు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుని రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక ఐకాన్ విల్లాలో ఉన్న కమిటీ నాయకులు మాట్లాడుతూ ఆర్.యు.బి పనులు ఇంకా కొనసాగుతున్నడంతో స్థానిక ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకొని సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి తరితగతిన పనులు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర నిమిత్తం లేదా ఆసుపత్రులకు వెళ్లేవారు ఇక్కడ నిత్యం ట్రాఫిక్ జామ్ కావడంతో అనేక ఇబ్బందులు పడు తున్నారు. కార్లు, ఆటోలు వెళ్లేందుకు వీలు లేకుండా ఉండేది. అయితే ప్రస్తుతం వాటికి కూడా దారి ఉండడంతో ట్రాఫిక్ రద్దీ తీవ్రతరమైందని చెప్పవచ్చు. అయితే ఈ దారిలో ప్రస్తుతం కూడా పెద్ద కార్లు వెళ్లలేవు. అత్యవసర నిమిత్తం ఆసుపత్రికి వెళ్ళదలచినవారు చుట్టూ సుమారు పది కిలోమీటర్ల పైగా తిరిగి ఊటుకూరు, ఐటిఐ కూడలి గుండా కడప నగరంలోకి వస్తున్నారు. మరికొందరు రిమ్స్, ఎస్టేట్ మీదుగా కడపకు చేరుకుంటున్నారు. పాత రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు మరీ చిన్నదిగా ఉండడంతో స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. కొత్త ఆర్యూబి పనులు ప్రారంభించి ఏడాది దాటింది. ఇంకా ఇప్పటికి కూడా పనులు పూర్తికాలేదు. దీంతో తమ విలువైన సమ యంతో పాటు పెట్రోల్,డీజిల్ కూడా వృధా అవుతుందని స్థానిక ప్రజలు తమ బాధను వెలిబుచ్చారు. పనుల నిమిత్తం చింతకొమ్మదిన్నె మండలంలోని పలు గ్రామాల నుంచి కడప నగరానికి ఈ దారి గుండానే కూలీలు అధిక సంఖ్యలో వస్తారు. మహిళలు తమ పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్ళేందుకు కూడా ఏకైక రస్తా ఇదే. ఇక్కడ నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలుగుతుండడంతో ఒక్కోసారి 10 నుంచి 20 నిమిషాలు కూడా వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, కడప ఎమ్మెల్యే, మేయర్, ఈ ప్రాంతానికి చెందిన డిప్యూటీ మేయర్ ఆర్.యు.బి బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తి చేయించేందుకు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## సంక్రాంతి సంబరాల్లో జడ్పీటీసీ లతారెడ్డి

### ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి పాల్గొన్నారు. మంగళవారం స్థానిక బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు పి.సుష్మా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా లతారెడ్డి మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపాలని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసిరావడానికి, సంబంధాలను బలోపేతం చేయడానికి పండుగలు అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. సంప్రదాయ సంగీతం, నృత్యాలు, కళలు, ముగ్గులు, ప్రత్యేక వంటకాలు, వేషధారణ ద్వారా సంస్కృతిని వ్యక్తపరుస్తాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి విజయభారతి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెకు పండగ



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** సంక్రాంతి సందడి మొదలయ్యింది. పొట్ట చేత పట్టుకుని పట్టణాల్లో జీవనం సాగిస్తున్న వారంతా పల్లె బాట పట్టడంతో నగరం బోసిపోతున్నట్లు ఉండగా, అదే క్రమంతో వచ్చేవారితో పల్లెలు కళకళలాడుతున్నాయి. ఇతర పట్టణాల్లో స్థిరపడిన వారు పిల్ల పాపలతో పల్లె బాట పట్టారు. రైల్వే స్టేషన్, బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసి పోయాయి. ఎప్పుడెప్పుడు తమ ఊరి బస్సు వస్తుందని, ఎప్పుడెప్పుడు సొంత గ్రామానికి వెళ్లాలన్న ఆనందంతో బస్సుల వైపు ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. ఏ బస్సు చూసిన ప్రయాణికులతో కితకిటలాడాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను అదనపు చార్జీలు కాకుండా నడిపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పల్లెకు పండుగ సంక్రాంతి పండగ.

## మచ్చా అంకన్న నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలం కొండ్రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మచ్చా అంకన్న (55 సంవత్సరాలు) మంగళవారం హఠాన్మరణం చెందడంతో ఆయన భార్య నారాయణమ్మ, కుమారులు అశోక్ కుమార్, అనీల్ కుమార్, కుమార్తె అనురాధ, అల్లుడు శివశంకర్‌లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ ప్రశాంత్ తో కలిసి మృతుని గ్రామం లోని వారి నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు దానం చేస్తే అంధత్వంతో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన నేత్రదానం పై అవగాహనా కలిగి 9966509364 కి



సంప్రదిస్తే మరణం తరువాత కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూడాలని కుటుంబ సభ్యులు తలిస్తే నేత్రదానం ద్వారా మాత్రమే అది సాధ్యం అవుతుంది. కావున నేత్రదానం అనే ఈ పుణ్యకార్యక్రమం తోనే అంధరహిత సమాజం సాధ్యం అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## బొప్పాయి మొలకలపై అడవి పందుల బీభత్సం

### బొప్పాయి రైతులలో ఆందోళన



చిట్వేలి మేజర్ న్యూస్ : ఎన్నో కష్టాలు పడి ఈ ఏడాది ఒక్క బొప్పాయి మొలక 30 రూపాయలు పెట్టి సాగు చేసిన భూమిలో మొలకలు నాటితే అడవి పందుల బీభత్సం రైతులకు తీరని నష్టాన్ని తెచ్చిపెట్టింది. చిట్వేలి మండలంలో అడవి పందుల బెడద ఇప్పుడు కొత్త ఏమి కాదు నాయకులు వచ్చి చూస్తున్నారు. వెళుతున్నారే తప్ప ఆదుకున్న వారు లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడింది. చిట్వేలి మండల పరిధిలోని కే కందుల వారి పల్లె, గ్రామం సమీపంలోని పొలంలో దుక్కి దున్ని డ్రిప్పు పైపులు వేసి 8 ఎకరాల పొలంలో 7000 బొప్పాయి మొలకలను వేశారు. అడవి పందులు మొలకలను నాశనం చేసేసాయి. కే కందులవారిపల్లెకు చెందిన కందుల శంకరయ్య, కందుల ఈశ్వరయ్య, కందుల మురళి, కందుల లక్ష్మమ్మ, కందుల రెడ్డమ్మ, వారికి చెందిన ఎనిమిది ఎకరాల పొలంలో ఉన్న బొప్పాయి మొలకలను అడవిపందులు ధ్వంసం చేశాయి. ఉదయం వచ్చి చూసే తలకే తలలు పట్టుకునే పరిస్థితి ఆ రైతులకు ఏర్పడింది. ఈ సందర్భంగా వారి వేదన ఇలా ఉంది. 32 రూపాయలు ఒక్క మొలక కొన్నామని మొత్తం 2 లక్షల 24 వేలు ఖర్చు చేశామని వారు రోదించారు. మొలకలు నాటిన కూలీలకు దుక్కులు దున్నడానికి మొత్తం కలిపి దాదాపు నాలుగు లక్షల రూపాయలు నష్టపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం సహాయం చేయాలని ఆ రైతులు కోరారు. రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం, గ్రామ సచివాలయ ఉద్యాన శాఖ సహాయకురాలు శివాత్మిక, అటవీ శాఖ వారి తరపున శ్రీనివాసులు, పొలంలో జరిగిన నష్టాన్ని పరిశీలించారు. గత ఏడాది కూడా మండలంలోని మైల పల్లె ,పంచాయతీ ఎం రాచపల్లి, గ్రామ సమీపాన వందల ఎకరాలలో నష్టపోయిన సంగతి మనకందరికీ తెలిసిందే అప్పటి కూడా నాయకులు వచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకుంటామని చెప్పినట్లు ఆ గ్రామంలోని ప్రజలు అంటున్నారు. ఇలాంటి ఘటనలపై ప్రత్యేక చొరవ ప్రభుత్వం తీసుకొని రైతులను ఆదుకోవాలని బొప్పాయి సాగు చేసే రైతన్నలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ సీజన్ వన్ ప్రారంభించిన ముక్క సాయి వికాస్ రెడ్డి

### యువతలో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి - టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి



చిట్వేలి మేజర్ న్యూస్ : యువకులు చదువుతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించడం అభినందనీయమని యువతలో నాయకులుగా ఎదిగిన వారు గ్రామస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి, తనయుడు టిడిపి నియోజకవర్గయువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజు కుంట నరసింహ, అన్నారు. చిట్వేలి, మండల పరిధిలోని కే కందులవారిపల్లె, పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్ వన్, ఆ గ్రామ యువ నాయకుల ఆహ్వానం మేరకు నాయకులతో కలిసిముక్క సాయి వికాస్ రెడ్డి, ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. ఆరోగ్యానికి క్రీడ ఎంతో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. ఇలాంటి క్రీడలు యువతను మంచి దిశలో నడిపించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సామాన్య ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన యువతను కోరారు. క్రికెట్ టోర్నమెంట్ ద్వారా గ్రామాల మధ్య స్నేహభావం మరింత పెరుగుతుందని యువత ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడల పై దృష్టి పెట్టి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు మంచి పేరు తేవాలని యువతను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏదోటి రాజశేఖర్ నాయుడు, పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు రంగయ్య, జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, బొంతల శివ నాగేశ్వరరావు, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భావి తరాలకు సంక్రాంతి గొప్పతనాన్ని తెలిపేలా పండుగ చేసుకుందాం!యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం యల్లటూరు భవన్ నందు జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గాన్ని అనుసరిస్తూ " రాజంపేటలో సంక్రాంతి వేడుకలు అనే కార్యక్రమాన్ని సంప్రదాయాలకు అనుగుణంగా రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా అన్నదాతను గౌరవించే విధంగా పాడిని పూజించి కనుమ పండుగ గుర్తొచ్చే విధంగా మొదలుపెట్టారు. తదుపరి చెడు అంతం కావాలని భోగిమంట కార్యక్రమంలో అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సేవా తత్పురులకు, సంఘ సేవకులకు, పెద్దలకు, ఉపాధ్యాయులకు, మిలటరీ వారికి, వికలాంగ అధ్యక్షుడైన అబ్దుల్ ఖాదర్ కి క్రీడాకారులను మహిళలను గౌరవంగా సంక్రాంతి జ్ఞాపికలు ఇచ్చి వారిని సన్మానించిన య ల్లటూరు శ్రీనివాసరాజు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దలు శ్రీ కాకర్ల రాముడు సంక్రాంతి పండుగను ఉద్దేశించి దాన్ని విశిష్టత గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అన్ని రంగాలకు సంబంధించిన వారు అదే విధంగా జనసేన శ్రేణులు, కూటమి శ్రేణులు, స్థానిక పూల ప్రజలు మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడి పందాలు పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### రూరల్ పరిధిలోని మండలాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు రైల్వే కోడూర్ రూరల్ సీఐ డి శ్రీనివాసులు




చిట్వేలి మేజర్ న్యూస్ : కోడి పందాలు పేకాట స్థావరాలు ఏర్పాటు చేస్తే కఠినమైన చర్యలు తప్పవని ప్రశాంత వాతావరణంలో రూరల్ పరిధిలోని చిట్వేలి, ఓబులవారిపల్లి, పుల్లంపేట,పెనగలూరు, మండల ప్రజలకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని. రైల్వే కోడూర్ రూరల్ సీఐ డి శ్రీనివాసులు, వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం, ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందంగా శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. పండుగ పేరుతో కోడిపందాలు పేకాట వంటి అక్రమ జూదాలు నిర్వహించిన లేదా పాల్గొన్న చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశాలమైన వాతావరణం కొండ ప్రాంతాల ముళ్ళ పొదలను జనసంచారం లేని చోట డ్రోన్ కెమెరాలతో జల్లెడ పెడతామన్నారు. పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెడతామని చెప్పారు. పండుగ పేరుతో గ్రామాలలో పచ్చని పొలాల మధ్య ఇష్టానుసారంగా వ్యవహరించిన అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడిన అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో శాస్త్రీయబద్ధంగా పండుగ జరుపుకోవడం మన ఆనవాయితీ అన్నారు. పిల్ల పాపలతో మన పూర్వీకులు అందించిన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ పండుగ జరుపుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. రూరల్ పరిధిలో ఉన్న మండలాల లో ఉన్న గ్రామాలలో ఎటువంటి సాంఘిక కార్యకలాపాలు కోడిపందాలు పేకాటలు వంటివి నిర్వహిస్తే పోలీసులకు ప్రజలు నేరుగా తెలియజేయాలని ఆయన కోరారు. శాంతిభద్రతల కు ఆటంకం కలిగిస్తే కొరడా గులిస్తామని హెచ్చరించారు. సంక్రాంతి సంస్కృతిని కాపాడుకుందామని ఆయన ప్రజలను కోరారు.

## రెండున్నర కోట్లతో వ్యయంతో సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం

### - భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా




మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని గంగారపు లేఔట్,మోతీ నగర్,బెంగళూరు బస్టాండ్,సంతగేటు,ప్రశాంత్ నగర్, నీరుగుట్టువారిపల్లి, అనపపగుట్ట మరియు టీచర్స్ కాలనీ నందు సుమారు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణానికి మంగళవారం భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.ముఖ్యంగా సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుతోందన్నారు.నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికై అంకితభావంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కూటమి పాలనలో అన్నివర్గాల ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),నవీన్ చౌదరి,కంచర్ల మల్లికార్జున నాయుడు,డ్యాన్స్ రెడ్డెప్ప,బాలమాలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య సంస్థలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ సూచనల మేరకు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.పిల్లలకు భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను మరియు పల్లె వాతావరణాన్ని కళ్లకు కట్టినట్టుగా చూపిస్తూ వారి ఆనందాల కేరింతల మధ్య సంబరాలు మిన్నంటేలా చేసి,ముగ్గుల పోటీలు,పిల్లల తీపి పొంగల్ మరియు గంగిరెద్దుల అలంకారాలు,గాలిపటాలు ఎగరవేయడం,హరిదాసులు సోది చెప్పే వారి వేషధారణలో పిల్లలు చూపరులను ఎంతో అలరించారు.ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తూ ఆటపాటలతో పిల్లలతో మమేకమై బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు మరియు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.అన్ని విషయాలలో సహకరిస్తున్న ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.163వ వివేకానంద జయంతిని పురస్కరించుకొని పిల్లలకు స్వామి వివేకానంద సేవలు గురించి తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు.అనంతరం పిల్లలు ఉపన్యాసాలు,పాటలతో వివేకానంద సేవలను తెలియజేశారు.వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం కొనియాడుతూ నేటి యువతకు ఆయన ఎప్పుడు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని తెలుపుతూ అందరికీ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఎ.కవిత రాణి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవిఎస్ బాబు,కోశాధికారి పట్నం గిరిజామ్మల్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.కృష్ణచరణ్,ఉపాధ్యాయుల బృందం జనార్ధన రెడ్డి,ప్రసన్న,సుప్రజ,భార్గవి,భారతి,నేత్ర,లీ మార్షల్ అకాడమీ వ్యవస్థాపకులు మురళి,సురేంద్ర,వెంకటేష్,ఆనంద వృద్ధాశ్రమ వృద్దులు,చిన్నారులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో సంక్రాంతి విందులోపాల్గొన్న జెడ్‌పి చైర్మన్, వైసీపీ నాయకులు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో కోగటం రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం ఆత్మీయ విందు నిర్వహించారు. ఈ విందుకు జెడ్‌పి చైర్మన్ రామగోవిందరెడ్డి హాజరై స్థానిక నాయకులతో ముచ్చటించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర రెడ్డి, వైకాపా నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర రెడ్డి, రావులపల్లి సర్పంచ్ పైడేల శివరామిరెడ్డి, ఖాజీపేట మండలానికి చెందిన వైకాపా నాయకులు పాల్గొని పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు పైడేల శివరామిరెడ్డి, త్రిపురవరం సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు జంగిటి శివప్రసాద్, కొత్తపేట చంద్రశేఖర్, సర్పంచులు గోపిరెడ్డి పెద్దిరెడ్డి, ఇరగంరెడ్డి లక్ష్మి రెడ్డి, ముత్తులూరు పాడు బాబు రెడ్డి, గుజ్జల మురళి, మాజీ డీలర్లు నందిపాడు సుబ్బిరెడ్డి, గంగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కోటంగురువాయపల్లి చంద్ర ఓబుల్ రెడ్డి, అగ్రహారం నాయకుడు నాగినేని రూపేంద్రతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరంతరాయంగా త్రాగునీటిని అందించడమే లక్ష్యం

**వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి**



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటిని అందించడమే లక్ష్యమని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని ఒకటవ డివిజన్, మోడల్ కాలనీలో నిర్మించిన హై లెవెల్ వాటర్ ట్యాంక్ మంగళవారం ఎమ్మెల్యే మాధవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నామని, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా పనులు కొనసాగుతాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులోని వై.యస్.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో సంక్రాంతి సంబరాలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో 14 సంవత్సరాలనుండి ఫ్రెండ్షిప్ చిన్న పిల్లల క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం నుండి గురువారం వరకు జరుపుతున్నారు. ఈ టోర్నమెంట్ లో 24 జట్లు పాల్గొంటున్నాయి. హెూరా హెూరీగా జరిగే ఈ పోటీలలో మొదటి బహుమతిగా రూ.11,111 ట్రోఫీ, రెండవ బహుమతిగా రూ. 88,880 ట్రోఫీ. మూడవ బహుమతి రూ. 6666o ట్రోఫీ, అలాగే ప్రతి మ్యాచ్ నందు హ్యాట్రిక్ సిక్స్ గాను రూ.666, హ్యాట్రిక్ ఫోర్లు కు గాను రూ.444, హ్యాట్రిక్ వికెట్స్‌కుగాను 333 ఇవ్వడం జరుగుతుంది అని ఆర్గనైజర్స్ నారాయణ,(సన్న), అల్లూరి రాజశేఖర్ తెలిపారు. ప్రతి మ్యాచ్‌కు 8 ఓవర్స్ ఉంటాయని ఎంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమని అలాగే రూల్స్ కు విరుద్ధంగా ఎవరైనా నడుచుకుంటే వారిని టోర్నమెంట్ నుండి తొలగించడం జరుగుతుందని తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వహించుకోడానికి సహకరించిన వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఆచార్య జి. జయచంద్ర రెడ్డి కి టోర్నమెంట్ ఆర్గనైజర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొద్దుటూరుకు చెందిన మోరే వెంకట సాహిత్య జాతీయ వేదికపై ఘనత




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన మోరే వెంకట సాహిత్య జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా భారతీయ యువ పార్లమెంట్ 2026లో ఘనవిజయం సాధించారు. దేశ వ్యాప్తంగా ఎంపికైన ప్రతినిధుల మధ్య సాహిత్య ఆంధ్రప్రదేశ్ తరపున ఆకట్టుకునే ప్రసంగం చేసి, "మహిళల భద్రత" అనే అంశంపై తన దృక్పథాన్ని ప్రతిపాదించారు. భారత మాజీ కేబినెట్ మంత్రి స్మృతి జుబిన్ ఇరానీ గారు, ఇతర కేంద్ర మంత్రులు, ప్రతిష్ఠాత్మక డెలిగేట్లు హాజరైన ఈ వేదికపై సాహిత్య ప్రసంగం ప్రశంసల వర్షం కురిపించింది. తన స్ఫూర్తిదాయక ఆలోచనలు, నిశితమైన పరిశీలనతో ఆమె ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక వేదికలో ఆమె న్యాయ ఢ న్యాయ వ్యవహారాల మంత్రిత్వ శాఖను ప్రతినిధ్యం వహించే గౌరవం దక్కించుకున్నారు. అంతేకాదు, భారతీయ యువ పార్లమెంట్ 2026 బ్రాండ్ అంబాసడర్‌గా ఎంపికయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశవ్యాప్తంగా టాప్ 5 రాష్ట్రాల్లో స్థానం పొందడం సాహిత్య ప్రదర్శనకే ప్రతిఫలమని నిర్వాహకులు అభినందించారు. "ప్రతి మహిళ భయంలేని భవిష్యత్తు కోసం చట్టం కేవలం పుస్తకాల్లో కాకుండా, ప్రజల మనసుల్లో ఉండాలి" అని సాహిత్య తన ప్రసంగంలో పేర్కొంది. సాహిత్య ప్రస్తుతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందుతున్నారు. అంకితభావం, ప్రతిభ, ప్రజాభిముఖ ఆలోచనలతో జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన ఆమె, యువతకు ఆదర్శంగా నిలిచారు.

## ప్రజలకు కూటమి ప్రభుత్వం సంక్రాంతి కానుక ధరల పెంపు

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు కూటమి ప్రభుత్వం సంక్రాంతి కానుకగా ధరల పెంచిందని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న సంక్రాంతి పండుగ కు కూటమి ప్రభుత్వం ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు, మరో వైపు మద్యపాన ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై అదనపు భారం మోపిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల కాలంలో నిత్యావసర సరుకుల ధరలు దాదాపు ఒకటిన్నర రెట్లు పెరిగాయని, మద్యపాన ధరలు తమ ప్రభుత్వం తో పోలిస్తే దాదాపు క్వార్టర్ పై రూ.20 వరకు పెరిగిందని వివరించారు. గతంలో ఎన్నికల ముందు నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని, మద్యపాన ధరలు తగ్గించటంతో పాటు కల్తీ మద్యం నివారిస్తామని తెలిపి అందుకు వ్యతిరేకంగా ప్రస్తుతం చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలకు పండుగ పూట కూడా పచ్చడి మెతుకులే మిగిలాయని వాపోయారు. ఈ రాష్ట్రంలో 20 నెలల కాలంలో దాదాపు 3 లక్షల కోట్ల రూపాయల అప్పులు, బోగస్ కంపెనీలకు ఆస్తుల ధారాదత్తం, విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని భోగి మంటలో దహనం చేయాలని సూచించారు.

**శభాష్ వన్ టౌన్ సిఐ శ్రీరామ్**

కాగా ఇటీవల వన్ టౌన్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని 6 బ్రాందీ షాపులు సమయ పాలన, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసి, ఎమ్మెల్యే అనూనయులకు కూడా రూల్స్ తప్పనిసరి చేయడం ఆనందకరమన్నారు. ఆయనతో లాగానే మిగిలిన పోలీసు స్టేషనుల సిఐలు వారి విధులు ఎవరికీ తలొగ్గకుండా నిర్వర్తించాలని కోరారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీకి చెందిన ఇరువురికి బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. పాత రామాపురం గ్రామానికి చెందిన అనుముల లక్ష్మీదేవి, దుర్గం బాలచెన్నమ్మలు అత్యవసర చికిత్స చేయించుకున్నారు. వారికి ఖర్చు బిల్లులను గ్రామ పంచాయతీ నాయకుడు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి ద్వారా మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధికి వారి బిల్లులు వివరాలను అందించి బిల్లులు మంజూరయ్యే చేయించారు. ప్రభుత్వం మంజూరు చేసిన సహాయ నిధిని యువ నాయకుడు రితీష్ రెడ్డి అనుముల లక్ష్మీదేవి రూ.73,122లు దుర్గం బాల చెన్నమ్మ రూ, 87,226ల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ,మండల యువ నాయకుడు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల మార్కారెడ్డి రాచ్చెరువు ఆయకట్టు చైర్మన్ అన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాత రామాపురం గ్రామానికి చెందిన రంగయ్య పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**ఒకరు మృతి మరొకరికి గాయాలు**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం ఈదులపల్లి సమీపంలోని హెచ్.పి పెట్రోల్ బంకు వద్ద మంగళవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొని రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో కలసపాడు మండలం కొండపేటకు చెందిన రఘు (20) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మరో వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్సులో సమీప పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల వివరాలు తెలియాల్సి ఉంది.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నేటి దినపత్రిక సూర్య**

**పత్రిక సేవలు అభినందనీయం - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**




**కమలాపురం మేజర్‌న్యూస్:** ప్రభుత్వానికి – ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ నిరంతరం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న నేటి దినపత్రిక సూర్య సేవలు అభినందనీయమని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, మంగళవారం కమలాపురంలో నేటి దినపత్రిక సూర్య వార్షిక క్యాలెండర్‌ను, సూర్య దినపత్రిక రిపోర్టర్ మద్రిచెన్నకేశవులుతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తూ నిజాయితీతో వార్తలను అందిస్తున్న సూర్య దినపత్రిక సమాజానికి ఎంతో ఉపయోగపడుతోందని ప్రశంసించారు, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రచురిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేసే బాధ్యతాయుత పాత్రను సూర్య దినపత్రిక పోషిస్తోందని తెలిపారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తూ వార్తలను అందించడం అభినందనీయమన్నారు, సమాజంలో మార్పుకు మీడియా పత్రిక కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి బాధ్యతను నేటి దినపత్రిక సూర్య సమర్థవంతంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు, భవిష్యత్తులో కూడా పత్రిక మరింత ప్రగతి సాధించి ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుందన్నారు.. ఆవిష్కరణలో మాజీ సర్పంచ్ కొండాయపల్లె మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, పుత్త బాలచంద్రారెడ్డి, మాజీసర్పంచ్ శ్రీనివాసులు చదివి రాళ్ళ, రమేష్ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే జైలుకే

### - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరిక



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఎస్పీ విలేకరులతో మాట్లాడారు. కోడిపందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తే జైలు తప్పదన్నారు.అబశ్రీశ్రీపందేల కోసం స్థలాలు ఇచ్చిన యజమానులను కూడా నిందితులుగా పరిగణించి కేసులు నమోదు చేస్తామన్నారు.పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు,పాస్‌పోర్ట్ రావడం కష్టమవుతుందని,యువత భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచించారు.పాత నేరస్తులపై నిఘా ఉంచామని,నిబంధనలు ఉల్లంఘిస్తే అరెస్టులు తప్పవని స్పష్టం చేశారు.అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు స్థానిక పోలీస్ స్టేషనుకు లేదా డయల్ 112కు ఫిర్యాదు చేయాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.అదేవిధంగా జిల్లా ప్రజలకు,పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు మీడియా సోదరులకు ఎస్పీ భోగి సంక్రాంత్రి,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంక్రాంతి పండుగ వేళ ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ వేళ ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆకాంక్షించారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి జిల్లా ప్రజలకు, మిత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు,అధికారులకు,మీడియా మిత్రులకు,కార్మికులకు భోగి,సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.పర్వదినాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమన్నారు.తెలుగుదనాన్ని లోకమంతా చాటిస్తూ,మన సంప్రదాయాన్ని విశ్వమంతా పరిచయం చేస్తూ, ప్రతి ఇంట్లో సంక్రాంతి పండుగ ఆనందం నిండాలని ఆయన ఆకాంక్షించారు.తెలుగు ప్రజలు అంతా సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరారు. కొత్త పంటలు ఇంటికి చేరి,ఆనందంగా పండుగ జరుపుకోవడం,కొత్త అల్లుళ్లు, కోడళ్ళు,చిన్నారులతో కుటుంబ సమేతంగా జరుపుకునే సంక్రాంతి మూడు రోజులపాటు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. పశు,పక్షాదులను ఆప్యాయంగా చూసుకుంటూ పండగ వేళ అందరూ సంతోషం గడుపుతారన్నారు.ఈ సంక్రాంతి అందరి జీవితాలలో సుఖ,సంతోషాలు నింపాలని కోరుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.

## బండెన్న స్వామి ఆశ్రమమానికి విచ్చేసిన దత్తాత్రేయ పీఠాధిపతి



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,బి.కొత్తకోట మండలం బీరంగి గ్రామం,గూగూటి కోన నందు గల బండెన్న స్వామి ఆశ్రమానికి మంగళవారం విజయవాడ దత్తాత్రేయ పీఠం పీఠాధిపతి డాక్టర్ ధర్మానంద స్వామీజీ విచ్చేశారు.ముందుగా ధర్మానంద స్వామీజీకి బండెన్న స్వామి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి ఘన స్వాగతం పలికారు.ఆయన రెండు రోజులు ఉండనున్నారు.బండెన్న స్వామి పీఠము నందు జరుగుతున్న సనాతన ధర్మ ప్రచారాన్ని,ప్రత్యేక పూజల నిర్వహణ,భక్తుల ఆదరణను,ఆశ్రమము నందు నిర్మించిన సంస్థ దేవతల విగ్రహాలను సందర్శించడానికి విచ్చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీపతి స్వామి మాట్లాడుతూ సనాతన ధర్మం కోసం పీఠాధిపతులు,స్వామీజీలు కలిసి చేయవలసిన కార్యాచరణ గురించి చర్చించడానికి ఆయన విచ్చేశారని,కావున భక్తాదులందరూ బండెన్న స్వామి ఆశ్రమమానికి విచ్చేసి స్వామీజీ ఆశీస్సులు పొందాలని సూచించారు.

## పెద్దనపాడులో అట్టహాసంగా అల్లసాని పెద్దన విగ్రహావిష్కరణ

### - హాజరైన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నైనారి మునిగోపాలకృష్ణ



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : వైఎస్సార్ కడప జిల్లా,యర్రగుంట్ల మండలం,పెద్దనపాడులో అష్టదిగ్గజాలలో ఒకరైన అల్లసాని పెద్దన విగ్రహావిష్కరణ అట్టహాసంగా జరిగింది.అల్లసాని పెద్దన జీవితం,సాహిత్యం అనే అంశంపై శతాధిక కనిసమ్మేళనం పెద్దనపాడులో సభాకార్యక్రమం నిర్వహించబడింది.అన్నమయ్య జిల్లా రచయితల గౌరవాధ్యక్షులు డాక్టర్ నైనారి మునిగోపాలకృష్ణకు ఆచార్యుల మల్లికార్జునరెడ్డి ఆహ్వానం పలకగా శతాధిక కవి సమ్మేళనంలో పాల్గొని అల్లసాని పెద్దన ఆంధ్ర కవితా పితామహుడు అష్టదిగ్గజుల గొప్పగజం అనే కవితను చదివి వినిపించారు.అనంతరం డాక్టరు నైనారి మునిగోపాలకృష్ణను జ్ఞాపిక శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించారు.విగ్రహ దాత రామమోహన రెడ్డి డాక్టర్ నైనారి మునిగోపాలకృష్ణను సాధరంగా ఆహ్వానించగా,విగ్రహ దాత రామ్మోహన్ రెడ్డి స్ఫూర్తిని మునిగోపాల కృష్ణ ప్రశంసించారు.అదే క్రమంలో అల్లసాని పెద్దన వ్యాస సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించారు.శ్రీశ్రీశ్రీ గోవిందానంద సరస్వతి స్వామి,పంపాక్షేత్రం,జొన్నవిత్తుల రామలింగేశ్వర శాస్త్రిలు పెద్దన విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర కవితా పితామహుడు,అష్టదిగ్గజ కవి,విజయ నగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అష్ట దిగ్గజాలలో అగ్రగణ్యుడని పేర్కొన్నారు.పెద్దన అంటే శ్రీకృష్ణదేవ రాయలకు అమితమైన గౌరవమని,దానికి నిదర్శనంగా ?పెద్దన మనుచరిత్రను అంకితం ఇచ్చేటప్పుడు రాయలు స్వయంగా ఆయన పల్లకిని మోశారని,?రాయలు తన చేతులతో పెద్దన కాలికి గండ పెండేరాన్ని తొడిగారన్నారు.

## ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### బైక్ ర్యాలీలో పాల్గొన్న సిఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ శోభ



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ : లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి సి.ఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై గోల్కొండ శోభ గారి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, నాయకులు, యువకులు ఈరోజు మోటర్ బైక్ లపై హెల్మెట్ ధరించి మర్రిచెట్టు సర్కిల్ నుంచి లక్కిరెడ్డిపల్లి లోని స్థానిక మూడు రోడ్ల కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మూడు రోడ్ల కూడలిలో సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ హెల్మెట్ వాడటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆయన వారి కి తెలియచేశారు. పోలీసు సిబ్బంది హెల్మెట్ ధరించడం వల్ల ప్రజలు కూడా మనల్ని ఆదర్శంగా తీసుకొని వారు కూడా హెల్మెట్ ధరించడం జరుగుతుందని అన్నారు. మోటార్ బైక్ నడిపే వాహనదారుడు హెల్మెట్ ధరించాలని కార్ డ్రైవర్ సీట్ బెల్ట్ వేసుకోవాలన్నారు దానివల్ల యాక్సిడెంట్లు నివారించవచ్చని పేర్కొన్నారు. ఎస్సై గోల్కొండ శోభమాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దీనివల్ల ప్రాణహాని ఉండదన్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు టిడిపి యూత్ అధ్యక్షుడు పక్కిరయ్య, ముక్తార్ అహ్మద్ టోస్  ఆంజనేయులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరిస్తున్న టిడిపి సర్పంచ్



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : ప్రజాసమస్యలను బాధ్యతగా పరిష్కరిస్తున్న టిడిపి యువసర్పంచ్ నటరాజ్ నాయక్ పనితీరుపై సర్వత్ర ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ఆయన చొరవతో అవికే నాయక్ తండాలో పశువులకు సురక్షిత మార్గం ఏర్పాటయింది.అన్నమయ్య జిల్లా,పెద్దమండ్యం మండల పరిధిలోని అవికే నాయక్ తాండా పంచాయతీలో పశువుల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికింది.పెద్దేరు ప్రాజెక్ట్ నుంచి నీటి ప్రవాహం పెరగడంతో తండా వద్ద ఉన్న వాగు దాటలేక పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక సర్పంచ్,రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నటరాజ్ నాయక్ దృష్టికి వచ్చింది.సమస్య తెలుసుకున్న వెంటనే స్పందించిన నటరాజ్ నాయక్,యంత్రాల సహాయంతో పశువులు సురక్షితంగా అవతలికి వెళ్లేలా ప్రత్యేక దారి ఏర్పాటు చేయించారు.ఈ పనులను ఆయనే స్వయంగా పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తిచేయించారు.గ్రామస్తులు,పశువుల కాపరులు ఎదుర్కొంటున్న కష్టాన్ని తనదైన శైలిలో పరిష్కరించి,తండాలో పశుసంపద రక్షణకు కీలకమైన అడుగు వేశారని గ్రామస్తులు నటరాజ్ నాయక్‌ను అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా నటరాజ్ నాయక్ మాట్లాడుతూ పంచాయతీ ప్రజల సమస్యల పరిష్కారం సర్పంచిగా తన బాధ్యత అన్నారు.పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పన,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,యువమంత్రి నారా లోకేష్ బాబుల స్ఫూర్తితో ప్రజాసేవకు పునరంకితమవుతున్నట్లు ఆయన వెల్లడించారు.

## 37వ జాతీయ రహదారి భద్రత



పీలేరు మేజర్ న్యూస్ : 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్ మరియు షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.యస్ లక్ష్మీ మరియు న్యాయ సలహాదారులు రాయల సుధాకర్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఎం.వి.ఐ విజయకుమారి మాట్లాడుతూ హెల్మెట్ ధారణ ప్రాణానికి రక్షణ అని సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడుపుట అత్యంత ప్రమాదకరమని మద్యం సేవించి నడపడం అధిక వేగంగా డ్రైవ్ చేయడం పొంచి ఉన్న ప్రమాదం అని అలాగే సీట్ బెల్ట్ తప్పక ధరించాలని తెలియజేశారు. షీ సంస్థ అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి మొదటి గంట చాలా కీలకమైనదని దీనినే గోల్డెన్ అవర్ అంటారని, ప్రమాదం జరిగిన ఒక గంటలోపు సరైన చికిత్స అందించిన ఎడల వారి ప్రాణము కాపాడుటకు అవకాశం ఎక్కువగా ఉండునని రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్య సహాయం అందించిన ఎడల నగదు ప్రోత్సాహము ఉండును అని తెలియజేశారు గోల్డెన్ అవర్ లో హాస్పిటల్ నందు చేర్పించిన రహవీరకు ప్రోత్సాహక బహుమతిగా 5000 రూపాయలను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. డ్రైవర్లకు మరియు కండక్టర్లకు యోగ లోని ప్రాణాయామ ధ్యాన శిక్షణ ద్వారా మెదడుపై నియంత్రణ తెప్పించి ప్రశాంతమైన మనసుతో డ్రైవింగ్ చేసే విధంగా చేయ వచ్చునని తెలియజేశారు న్యాయ సలహాదారులు రాయల సుధాకర్ మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని గమ్యం చేరడానికి ముందుగానే బయలుదేరి తక్కువ వేగంతో భద్రంగా గమ్యం చేరాలని అదేవిధంగా పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని మద్యం సేవించి వాహనం నడుపుట ద్వారా మోటారు వాహన చట్టం సెక్షన్ 185 ప్రకారం ఆరు నెలల వరకు జైలు శిక్ష విధింపబడును అని తెలియజేశారు యువత వారి ఆనందం కోసం అధిక వేగంతో ప్రయాణించి ప్రాణాలపైకి తెచ్చుకోవద్దని రోడ్ సేఫ్టీ రూల్స్ ని అధికమించరాదని సైన్ బోర్డులను గమనించి వాహనాలు నడపాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆఫీసర్ సిబ్బంది మరియు వాహన చోదకులు పాల్గొనడం జరిగినది.

## సేవలో దైవత్వం చాటిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అన్నవరం నందు టీ.వెంకట సుబ్బమ్మ అనే మహిళ అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అహమ్మద్ హుస్సేన్, అశోక్ కుమార్, కృపా అగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు ప్రసన్న కుమార్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

కడప రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా ప్రజలు సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఉమ్మడి జిల్లా లోక్సత్తా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ మంగళవారం జిల్లా ప్రజలకు, పార్టీల నాయకులకు, కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- మదనపల్లె ఆర్టీఓ డి.అశోక్ ప్రతాప్ రావు సూచనలు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట అన్నమయ్య సర్కిల్ వద్ద వందలాది మంది ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి మదనపల్లె ఆర్టీఓ డి.అశోక్ ప్రతాప్ రావు,మదనపల్లె ఎంవీఐ పి.దినేష్ చంద్ర,ఏఎంవీఐ బి.శ్రీహరి,ఏఎంవీఐ టి.శివ లింగయ్యలు హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆటో రిక్షా డ్రైవర్లు,ద్విచక్ర వాహన దారులు,ఎల్జివి డ్రైవర్లు మరియు సాధారణ రోడ్డు ప్రయాణికులను రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు.ఇందుకు హెల్మెట్ ధరించాలి,దాని అవసరంపై అవగాహన కల్పించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం,సీట్ బెల్ట్ ధరించడం,వాహనానికి సంబంధించిన రికార్డులు కలిగి ఉండటం,ఇతర రోడ్డు భద్రత అంశాలపైన సమగ్రంగా వివరించారు.అదేవిధంగా రోడ్డు భద్రతపై కరపత్రాలు విడుదల చేసి,ప్రజలకు పంపిణీ చేశారు.

## మల్లయ్య అన్నదానానికి నాణ్యమైన బియ్యం..ఈవో మునిరాజా



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండలో ప్రతి రోజు భక్తులకు అన్నదానానికి నాణ్యమైన బియ్యం కొనడానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం భక్తులు దానం చేసిన 3517 కిలోల పాత బియ్యాన్ని రూ70,340 వేలకు విక్రయించి అదే సొమ్ముతో నాణ్యమైన బియ్యం కొని భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ బియ్యం విక్రయ తంతు లో ఆలయ రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట,మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర,జనసేన మండల. నాయకుడు ఎద్దుల నరసింహులు,నరేంద్ర నాయుడు, పరసతోపు పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# సంబరాల సంక్రాంతి అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి..!

**రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు - అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి**

దువ్వూరు, మేజర్ న్యూస్ : సంబరాల సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, భోగ భాగ్యాలిచ్చే భోగి, సరదాలిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ కొత్త సంవత్సరంలో అందరి కుటుంబాలలో వెలుగులు నింపాలని తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరికీ అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదనాన్ని లోకమంతా చాటుతూ మన సాంప్రదాయాన్ని విశ్వమంతా తెలుపుతుతూ 14 న బుధవారం భోగి పండుగ, 15 న గురువారం మకర సంక్రాంతి , 16 న శుక్రవారం కనుమ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలని, సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనందాన్నిచ్చే సంబరాల సంక్రాంతి పండుగ అని, పాడిపంటలతో, పచ్చని పైరులతో సస్యశ్యామలం కావాలని ప్రతి రైతు ఇంట సంతోషాలు వెల్లి విరియాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరికీ భోగభాగ్యాలను ఇచ్చే భోగి, సరదాలు తెచ్చే మకర సంక్రాంతి, ఇప్పటినుండి కొత్తగా, సరికొత్తగా మరింత ఆనందాన్ని పంచాలని కోరుకుంటూ తెలుగు రాష్ట్రాల్లోని రెడ్డి బంధువులకు, ప్రజా ప్రతినిధులకు,, అధికారులకు,



ప్రజలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు అని రెడ్డి సంఘం అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# సమిష్టి కృషితో పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు

**పిసిసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ - పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డయ్య**

రామాపురం మేజర్ న్యూస్ : ఆనాటి నుండి ఈనాటి వరకు రాయచోటి నియోజకవర్గం అన్యాయం జరుగుతునే ఉందని ఏపీ పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ అన్నారు. రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కాంగ్రెస్, ముస్లిం మరియు ప్రజా సంఘాలు రాయచోటి పట్టణంలో దీక్షలు చేపట్టి నేటికీ 7 వ రోజు. ఈ దీక్షలకు మద్దతు తెలిపేందుకు వచ్చిన ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షులు అస్సలాం, సురేష్ మరియు సభ్యులకు ఆయన అభినందించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గతంలో రాయచోటికి మంజూరైన రైల్వే లైన్, సైనిక్ స్కూల్ మెడికల్ కాలేజ్ ఇప్పుడు జిల్లా కేంద్రం..ఇలా వచ్చింది అలా వెళ్ళిపోయింద న్నారు. ఇలా ఒక్కొక్కటి వరుసగా ఒక్కొక్క నాయకుడు దోచుకుని వెళ్ళిపోతున్నాడు. రాయచోటికి మంజూరైన సంస్థలను ఆపే శక్తి ప్రభుత్వానికి ఉంది. లేదా ప్రధాన ప్రతిపక్షానికి ఉంది. రాయచోటి అభివృద్ధిని అందరూ దోచుకుని పోతుంటే ఆపే నాధుడే కరువయ్యాడు. కనురెప్ప కాటిస్తే కాపెవరు కంటికి! అంటూ ఆయన శ్రీ శ్రీ సాహిత్యాన్ని అందించారు. కొంతమంది స్వార్థ రాజకీయా ల కోసం రాయచోటి నియోజక వర్గ ప్రజల ఆత్మ గౌరవాన్ని, అభివృద్ధిని బంగాళాఖాతంలో నిమజ్జనం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఈ దీక్షలకు కార్మిక, కర్షక, శ్రామిక, విద్యార్థి, వ్యాపార, ఉద్యోగుల సంఘాలన్నీ మద్దతు తెలిపి ప్రత్యేక జిల్లా కోసం పోరాడుదాం రండి. సమిష్టి కృషితో పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు అని చెప్పారు. అనంతరం దీక్షా శిబిరానికి విచ్చేసి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించి న రాష్ట్ర పెన్షనర్అసోసియేషన్ కార్యదర్శిరెడ్డయ్యమాట్లాడుతూ రాయచోటి జిల్లా కేంద్రం ఇతర ప్రాంతానికి తరలి వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఎన్నికల సమయంలో రాయచోటికి వచ్చిన చంద్రబాబు వేల మంది ప్రజల ముందు రాయచోటి జిల్లా కేంద్రంగా నే కొనసాగుతుంది. ఎక్కడికి వెళ్ళదని చెప్పి మాటమరిచా రని నియోజకవర్గ ప్రజల మనోభావాలను దెబ్బతిన్న




విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించి అన్నిమౌలికవసతులు ఉన్న14మండలాలు కలిపి ఒక ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికిడిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అస్లాం, సురేష్ ల ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి షాజహాన్, ఆఫీస్, రెడ్డి గణేష్, ఆప్తాబ్, ఓబుల్ రెడ్డి, నాదర్ బేగ్, రెడ్డయ్య గాలి రాజా, ఫకరుద్దీన్, శివకుమార్, అంజిబాబు లుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కావడంతో చుట్టు పక్కల ఉన్న మండలాల కార్మికులు, శ్రామికులు, కర్షకులు హర్షం వ్యక్తం చేసి ఎంతోమంది పేదలు కేంద్రానికి వచ్చి ఆనందంగా పనులు చేసుకుని బ్రతుకుతుంటే.. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకుల ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని జిల్లా వేరే ప్రాంతానికి తరలించి పేద కార్మికుల పొట్టలు కొట్టిన ప్రభుత్వం నిర్ణయం మార్చుకొని జిల్లా కేంద్రంగా రాయచోటిలో కొనసాగించాలి. లేనిపక్షంలో 14 మండలాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వానికి వారు డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సుర్ అలీ ఖాన్, కార్యదర్శులు సెక్రటరీ అమీర్, ఖాదర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, శ్రేణులు పాల్గొన్నారు.

## బొల్లు రామ్ మోహన్‌ను సన్మానించిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణానికి చెందిన డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ చైర్మన్, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బొల్లు రామ్మోహన్ రాయల్ తన నివాసంలో ఘనంగా దృశ్యాలవ పూలమాలతో సత్కరించి కొనియాడడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ అమరావతిలోని సత్యసాయి సిరిచువల్ ఆవరణలో కరుణ శ్రీ వేదికపై నిర్వహించిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో బంగారు మోడల్ ప్రశంస పత్రము పొందడం మన రాయల్ వారి కుటుంబ సభ్యులందరికీ కూడా గర్వకారణం అని కవి రచయిత అయిన బొల్లు రామ్మోహన్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లె సాగినేని రమణ రాయల్ సుబ్బరాయుడు రాయల్ సుబ్రమణ్యం రాయల్ సూర్య ప్రసాద్ రాయల్ రఘు రాయల్ వెంకటసుబ్బయ్య రాయల్ నరేంద్ర రాయల్ కూడా పాల్గొనడం జరిగింది. ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకి మన రాయల్ వారి కుటుంబీకులు అందరూ కూడా అన్ని విధాలుగా సహకారంగా ఉంటామని కోరుకుంటున్నానని వారు తెలిపారు.

## గరుడ వాహనంపై శ్రీవారు

**- స్వామి వారికి విశేష పూజలు**



వేంపల్లె మేజర్ న్యూస్: భోగి పండుగ సందర్భంగా గరుడ వాహనంపై శ్రీవారు విహరించారు. మంగళవారం స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలోని గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామికీ విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో శ్రీవెంకటేశ్వర స్వామిని గరుడ వాహనంపై గజమాలతో అలంకరించి గరుడోత్సవం నిర్వహించారు. పట్టణంలోనీ పురవీధుల్లో స్వామి విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్డిఓ వేసవి శిక్షణ ఇంటర్న్‌షిప్ కి మిట్స్ విద్యార్థుల ఎంపిక

**- యూనివర్శిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి**



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడిఏ),డి.ఆర్.డి.ఓ భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఓ),రక్షణ మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన వేసవి శిక్షణా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు 10 మంది విద్యార్థులు ఎంపికయినట్లు వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ బి.టెక్ చివరి సంవత్సరము చదువుతున్న సి.ఏ.ఈ విభాగం నుంచి 3,ఈ.సి.ఈ నుంచి 4 మరియు మెకానికల్ నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయినట్లు ఆయన అన్నారు.వీరు ఈ నెలలో ఇంటెర్షిప్ మొదలై జూన్ వరకు కొనసాగుతారన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామనాథన్,అసిస్టెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.ఎం బాలాజీ తదితరులు అభిందనలు తెలియజేసి ఇంటర్న్‌షిప్ దిగ్విజయంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.

## నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాల పరిధిలో ఉన్న ఓబులవారిపల్లి పుల్లంపేట పెనగలూరు చిట్వేల్ రైల్వే కోడూరు తో సహా ప్రజలందరికీ, శ్రేయోభిలాషులకు మిత్రులకు నూతన సంవత్సర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక మండలం, ప్రతి ఒక గ్రామం నుంచి కుల మతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా అభిమానులు ఉత్సాహంతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు.కోడూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ ఇక్కట్లకు గురికాకుండా, వాటికి తావివ్వకుండా ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ సంక్రాంతి పండుగ మూడు రోజులు జరుగుతున్న తరుణంలో ఎటువంటి ఆటంకాలను దరి చేరనీయకుండా జాగ్రత్తలు పాటించి చిన్న పెద్ద పిల్లలు, ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆకాంక్షించారు.

## డి.ఏ అరియర్స్ విడుదలపై హర్షం వ్యక్తం



పీలేరు మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు ఇవ్వవలసిన డి.ఏ మరియు డి.ఆర్ బకాయిలు 1100 కోట్ల రూపాయలను మరియు పోలీసు శాఖకు ఇవ్వవలసిన ఈ.ఎల్.ఎస్ 110 కోట్ల రూపాయలు ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్)జిల్లా సహాధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నట్లు తెలిపారు.ఉద్యోగుల పక్ష పాతి చంద్రబాబు నాయుడు అని అన్నారు.గత ప్రభుత్వం లో ఎన్నో ఉద్యమాలు చేసినా ఉద్యోగుల ను పట్టించుకోలేదని అన్నారు. అదేవిధంగా వచ్చే ఉగాది లోపు పీఆర్సి కమిటీని నియమించాలని, కమిటీ నివేదిక ఇచ్చే లోపు 30% మధ్యంతర భృతి ని ప్రకటించాలని కోరారు. డి ఏ బకాయిలు విడుదల చేసినందుకుగాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎంపీ వెంకట మిథున్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్: 2026 సంబంధించినా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను రాజంపేట ఎంపీ వెంకట మిథున్ రెడ్డి మంగళవారం సాయంత్రం ఆయన స్వాగ్రామమైన యర్రాతి వారి పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య ఉన్నది ఉన్నట్లుగా నిజాయితీగా నిర్భయంగా వార్తలు రాస్తూ పాఠకుల మన్ననలు పొందుతుందని ఆదరాభిమానం చెరగొంటున్నదని ఉమ్మడి రాష్ట్రంలోనే కాక కర్ణాటక, తమిళనాడులో కూడా ఎడిషన్లను పెట్టి నడుపుతూ తెలుగువారి ఆత్మగౌరవంతో పాటు అక్కడ తెలుగువారి సమస్యలను కూడా తెలుసుకొని వార్తల రూపంలో ప్రచురించుచున్నది ఈ వార్తాపత్రిక దిన దినాన అభివృద్ధి చెందాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నాను అని మిథున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, పీలే నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి, మదనపల్లి వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నిసార్ అహ్మద్, పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్, పీలేరు సూర్య ఇంచార్జ్ జిక్రియా సాహెబ్, కలకడ, కేవీపల్లి సూర్య రిపోర్టర్లు కిల్లా విజయ్ కుమార్ హఫీజ్ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## చీమనుపల్లి దర్గా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

**- దర్గా కమిటీ సభ్యులకి టిడిపి నేత సుకుమార్ బాబు హామీ**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,విశ్రాంత విజిలెన్స్ డిఎస్పి సుకుమార్ బాబును చీమనుపల్లి దర్గా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.మంగళవారం పుంగనూరులోని వారి స్వగృహం నందు 24వ వార్డు మైనార్టీ నాయకుడు అఫ్రోజ్ బాషా మరియు చీమనుపల్లి దర్గా కమిటీ సభ్యులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అలాగే దర్గా అభివృద్ధికి సహాయ,సహకారాలు అందించాలని అభ్యర్థించారు.దీనిపై సుకుమార్ బాబు సానుకూలంగా స్పందిస్తూ దర్గా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.పుంగనూరులో బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల పక్షాన అండగా ఉంటామని పేర్కొన్నారు.మైనార్టీల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడంతోపాటు దర్గా అభివృద్ధిలో తాము భాగస్వాములుమవుతామని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం,సీఎం చంద్రబాబు నాయుడు మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు.

## ఆలయ అభివృద్ధిపై ఎటువంటి విచారణకైనా తాము సిద్ధమే

**- సిటీఎం నలవీరగంగమ్మ ఆలయ కమిటీ సభ్యుల సవాల్**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని సీటీఎం పంచాయతీలో వెలసిన పవిత్ర,శక్తివంతమైన నలవీరగంగమ్మ ఆలయాన్ని రాజకీయాల కోసం పత్రికల్లో రాయించిన వారు మట్టికొట్టుకుపోతారని సీటీఎం నలవీరగంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు ధ్వజమెత్తారు.మంగళవారం సీటీఎం గంగమ్మ ఆలయం ఎదుట కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ 2014 సంవత్సరం నుంచి తాము ఒక కమిటీగా ఏర్పడి గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.బండల మిద్దెలో వున్న గంగమ్మ ఆలయాన్ని ఇప్పుడు జిల్లాలో ఎక్కడలేని విధంగా,దాతల విరాళాలు భక్తుల సహకారంతో రూ.2 కోట్లు ఖర్చు అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు.ఇన్నాళ్లు మౌనంగా వున్న ఒకరిద్దరు రాజకీయ స్వప్రయోజనాల కోసం ఆలయ కమిటీని,గంగమ్మ ప్రతిష్టను దిగజారుస్తూ ఓ పత్రికలో అభూతకల్పనలతో వార్త రాయించడం దురదృష్టకరమన్నారు.అమ్మవారి బంగారు,వెండి ఆభరణాలు,బ్యాంకు అకౌంట్లు లెక్కలు పక్కాగా వున్నాయని,తాము ఎవరి ముందైనా లెక్కలు చెప్పేందుకు సిద్ధంగా వున్నామన్నారు.ఇద్దరు రాజకీయ సైంధవులు అకారణంగా తమపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.పార్టీలకతీ తంగా ఆలయ కమిటీ ఏర్పడి అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ,ప్రతి ఏటా గంగజాతర ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఆలయ ఆదాయం,ఖర్చులు ప్రతిదీ లెక్కలు ఉన్నాయన్నారు.అనవసర ఆరోపణలు చేస్తూ గుడిజోలికి వచ్చిన వారు బాగుపడినట్లు చరిత్రలో లేదని హెచ్చరించారు.ఎవరైనా సరే అమ్మవారి ఆలయం ఎదుట నిలబడి ప్రమాణం చేసి ఆరోపణలు చేయాలని సవాల్ విసిరారు.నాలుగు గ్రామాల ప్రజలకు హక్కుగా గల గంగమ్మ ఆలయం అభివృద్ధి,లెక్కలు,ఖర్చులు చెప్పేందుకు తాము ఎప్పుడైనా సిద్ధంగా వున్నామన్నారు.ప్రతి గ్రామం నుంచి పెద్దలను తీసుకొచ్చి కొత్త కమిటీ ఏర్పాటు చేసినా తాము అభ్యంతరం తెలపమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సిటీఎం-1 సర్పంచ్ ఎస్.ఆనంద పార్ధసారది,పారపట్ల సురేంద్రరెడ్డి,వెలుగు చంద్ర,పొగాకు ప్రతాప్,ఓసూరి కిరణ్ కుమార్ తోపాటు యువ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి,శ్రీనివాసులురెడ్డి,ఉప్పు మహేంద్ర,మురళి,సుబ్బయ్య,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం కళాశాలలో స్టోర్ కింగ్ కంపెనీ క్యాంపస్ ఇంటర్వ్యూలు



కురబలకోట,మేజర్ న్యూస్ : కురబలకోట మండలం,అంగళ్లు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఫైనల్ ఇయర్ ఎంబీఏ చదువుతున్న విద్యార్థులకు మంగళవారం స్టోర్ కింగ్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఆరు లక్షల ప్యాకేజీతో కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు పొందారు.రవితేజ,వేమన రాహుల్,ఆర్షియా,సాయితేజ మరియు నందీష్ అనే విద్యార్థులకు బెంగళూరు కంపెనీ నందు పనిచేయుటకు ఆఫర్ లెటర్లను అందజేశారు.విద్యార్థులు వివిధ రకాల కంపెనీలకు సెలెక్ట్ అవుతుండడంతో విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ టీఎస్ గౌస్ బాషా,హెచ్ఓడి డాక్టర్ జి.ఎల్ మీనా మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## బీ టి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కడప రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని చలామరెడ్డిపల్లిలో ప్రజల రవాణా సౌకర్యార్థం నూతనంగా నిర్మించనున్న దీ రోడ్డు పనులను మంగళవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అధ్వాన్నంగా మారిన రహదారులకు మోక్షం కలిగిస్తూ, ప్రాధాన్యత క్రమంలో అన్ని డివిజన్లలో రోడ్డు పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యతతో కూడిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రాబోయే రోజుల్లో కడప నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు - యువత సందడి

## క్రికెట్ మైదానంలో కేక్ కటింగ్ - ఘనంగా సన్మానం - క్రీడాకారులతో బ్యాటింగ్ ఆడిన - పుత్తా లక్ష్మిరెడ్డి





వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఏ ఓబయపల్లి క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ -- సీజన్ 4 కార్యక్రమంలో భాగంగా యువత అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో కమలాపురం టిడిపి యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి మంగళవారం ఉదయం పాల్గొన్నారు, క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-4 నిర్వాహకులు మామిళ్ళ చెన్నారెడ్డి, మామిళ్ళ చెన్నకేశవరెడ్డి, మోపురి సునీల్ కుమార్ రెడ్డి వారి ఆహ్వానం మేరకు మైదానానికి చేరుకున్న పుత్తా లక్ష్మిరెడ్డికి యువత అభిమానులు ఘన స్వాగతం పలికారు, యువత మధ్యలోనే కేక్ కటింగ్ చేసి తన జన్మదినాన్ని జరుపుకోవడం విశేషంగా నిలిచింది, ఈ సందర్భంగా క్రీడాకారులు, అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని పుత్తా లక్ష్మిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, యువ నాయకుడిని శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు, ఈ కార్యక్రమం మొత్తం ఎంతో ఉత్సాహభరితంగా, సందడిగా జరిగింది, అనంతరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-4లో భాగంగా యువతతో కలిసి పుత్తా లక్ష్మిరెడ్డి స్వయంగా బ్యాట్ పట్టి బ్యాటింగ్ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, యువతతో కలిసి క్రీడా మైదానంలో ఆడుతూ వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు, యువ నాయకుడు మైదానంలో అడుగుపెట్టగానే యువత కేరింతలు కొట్టడంతో మైదానం మార్మోగింది, ఈ సందర్భంగా పుత్తా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ నా కోసం యువత అభిమానులు కేక్ కటింగ్ ఏర్పాటు చేసి, ప్రేమతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉంది, ముఖ్యంగా క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్--4ను అద్భుతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులకు నా ప్రత్యేక అభినందనలు అన్నారు, గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను మంచి దారిలో నడిపిస్తాయి అని తెలిపారు, అలాగే యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చి క్రికెట్ లీగ్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, ప్రతి యువకుడు క్రీడలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు, యువత ఆట ఆడుతుంటే తానూ బ్యాట్ తీసుకుని ఆడడం ద్వారా యువతకు ప్రోత్సాహం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ టిడిపి నాయకుడు రామకృష్ణారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, మామిళ్ళ చెన్నకేశవరెడ్డి, మోపురి సునీల్ కుమార్ రెడ్డి, చిట్టిబాబు, సురేష్, చల్లా సునీల్ కుమార్ రెడ్డి, పెంచల్ రెడ్డి, వేదరెడ్డి, వెంకటేష్ రెడ్డి, పెద్ద సంఖ్యలో యువత, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు..

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

## మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు మున్సిపాలిటీలోని కడప రోడ్డు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా సంక్రాంతి ఉత్సవాలలో పురస్కరించుకొని కబడ్డీ పోటీలు నిర్వహించుతున్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన కబడి క్రీడ పోటీల్లో మొత్తం 20 టీం జట్టు పాల్గొన్నాయి. మంగళవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో మైదుకూరు పురపాలక పరిధి గొల్లపల్లె రాయల్ టీం జట్టు విజేతగా నిలవగా, కాజీపేట కు చెందిన టీం సెవెన్ జట్టు రన్నర్ గా, దువ్వూరికి చెందిన భాష టీం జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా 20 వేలు, 10 వేలు ,5 వేలు నగదు బహుమతిగా దాత మాచనూరు చంద్ర అందజేశారు. అనంతరం యువత చదువు తోపాటు క్రీడల్లోనూ రాణించాలని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర అన్నారు. మాచనూరు చంద్రను, ఉపాధ్యాయులు ఏపీ శ్రీనివాసులను నిర్వాహకులు సన్మానించారు.

# మైదుకూరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో భేటీ అయిన ఎంపీ అవినాష్ రెడ్డి






మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు మండలం ఏ కొత్తపల్లె గ్రామానికి చెందిన కె రామచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు ఏవి సుబ్బారెడ్డి గృహముల యందు ఏర్పాటుచేసిన విందులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ రామగోవింద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు జీవనాధారంగా ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిలిపివేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని చర్చించారు.దీని పైన పెద్ద ఎత్తున రాయలసీమలో ఉద్యమం చేయాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జిల్లా పరిషత్ నిధులలో బిల్లులు పంచాయతీరాజ్ డిఇ బిల్లులు చేయకపోవడంతో ఈనెల 21వ తేదీన మైదుకూరులో డివిజనల్ ఇంజనీర్ ఆఫీస్ దగ్గర ఉద్యమం చేయాలని చర్చించారు. 21వ తేదీ లోపల బిల్లులు రాణి పక్షంలో ధర్నా చేయాలని చర్చించారు. ప్రజా సమస్యలపై చర్చించారు. కార్యకర్తకు ఏదైనా సమస్య వస్తే, అక్రమ కేసులు బనాయిస్తే ముందుండి పోరాడాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి,గంగాధర్ రెడ్డి, రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,ఎంపీపీ రఘురాం రెడ్డి, ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోగటం గ్రామంలో పేదలకే పెద్ద పీట

## గ్రామ అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కోగటం గ్రామంలో నిర్వహించిన 'మన ఊరు - మన పండగ' కార్యక్రమం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అధికారులతో కలిసి కోగటం గ్రామంలోని 125 మంది పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే దాదాపు రూ.4 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తిచేశామని, అలాగే ఇంకా రూ.2 కోట్ల రూపాయల పనులు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు, గతంలో ఇక్కడ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ గ్రామాభివృద్ధి సరిగా జరగలేదని విమర్శించారు, జరిగిన ఎన్నికలలో తమను నమ్మి ఆదరించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామని, కోగటం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు, గ్రామంలో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని తప్పకుండా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు, కార్యక్రమం అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ పాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరాం రెడ్డి, ఎంపీడీవో కేజీయా, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సంక్రాంతి పండుగ సందర్భంగా అధిక ఛార్జీలు వసూలు చేసే ప్రైవేట్ బస్సులపై 13 కేసులు నమోదు

## ప్రయాణికులకు బస్సు చార్జీలు అందుబాటులో ఉండాలి - జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్

రాయచోటి, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే అటువంటి పలు బస్సులపై 13 కేసులు నమోదు చేశామని, జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టిజిఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ధరల పర్యవేక్షణ బృందాల ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24ఐ7 హెల్ప్‌లైన్ నెంబర్ -- 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు.

గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన (13) బస్సులపై కేసులు నమోదు చేసి రూ.130000 జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన 2 బస్సుల పై కేసులు నమోదుచేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి ఈ ప్రకటనలో తెలిపారు.

# తుర్లు ఆనంద్ యాదవ్ అనుభవం వైకాపాకి ఎంతో అవసరం

## - ఘనంగా సన్మానించిన వివిధ విభాగాల నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీగా మదనపల్లె పట్టణానికి చెందిన తుర్లు ఆనంద్ యాదవ్ ఇటీవల నియమితులైన సంగతి విదితమే.ఈ నేపథ్యంలో ఏపీ యాదవ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రిటైర్డ్ టీచర్ అసోసియేషన్ తరపున జి.వి ప్రసాద్,రిటైర్డ్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం మరియు ఆర్.టి.డి ఫౌండర్,వైఎస్ఆర్టిఎఫ్ కె.విష్ణు వర్ధన్ రెడ్డి,రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ మాజీ ప్రెసిడెంట్,ఎపి వైఎస్ఆర్టిఎఫ్,చిత్తూరు యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మజ్జిగ గోపాల్ యాదవ్ తదితరులు పూలమాల,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో 21 సంవత్సరాలుగా విశేషమైన సేవలు అందిస్తున్నారన్నారు.అదేవిధంగా యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సమర్థవంతంగా పనిచేశారని కొనియాడారు.ఆయన అనుభవం వైఎస్ఆర్సిపి బలోపేతానికి దోహదపడుతుందని,స్టేట్ లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీగా ఆయన ఎంపిక ప్రశంసనీయమని కొనియాడారు.బడుగు,బలహీన వర్గాలకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు.అనంతరం వైకాపా బిసి విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మజ్జిగ కేశవ యాదవ్ ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మధుకర్ రెడ్డి,శారదా రెడ్డి,బుక్కే నరసింహ నాయక్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ ఆకాశాన్ని తాకే సంబరం -- గాలిపటాలు



వేముల మేజర్ న్యూస్:: సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలౌ గ్రామాల నుంచి పట్టణాల వరకు ఆకాశం రంగురంగుల గాలిపటాలతో కళకళలాడుతుంది. పిల్లల ఆనందానికి, పెద్దల జ్ఞాపకాలకు ప్రతీకగా నిలిచే గాలిపటాలు ఈ పండుగకు విడదీయరాని భాగంగా మారాయి.

గాలిపటాలను ఇంగ్లీషులో కైట్స్, హిందీలో పతంగ్గా పిలుస్తారు. అయితే తెలుగువారికి మాత్రం అవి గాలిపటాలే. చరిత్రకారుల కథనం ప్రకారం గాలిపటాల ఆవిర్భావం చైనాలో జరిగింది. తొలినాళ్లలో వీటిని సమాచార మార్పిడి, వాతావరణ సూచనల కోసం వినియోగించగా, కాలక్రమంలో వినోద సాధనగా మారాయి. భారతదేశంలోకి ప్రవేశించిన తరువాత పండుగలతో, ముఖ్యంగా సంక్రాంతితో బలమైన అనుబంధం ఏర్పడింది.

సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే సంక్రాంతి కాలంలో వాతావరణం నిర్మలంగా ఉండటం, చల్లని గాలులు వీచడం గాలిపటాల ఎగరవేతకు అనుకూలంగా ఉంటుంది. ఈ సమయంలో గాలిపటాలు ఎగరవేయడం ద్వారా ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే నమ్మకం కూడా ఉంది. ఉదయపు సూర్యకాంతి శరీరానికి మేలు చేస్తుందని పెద్దలు విశ్వసిస్తారు. గ్రామాల్లో అయితే గాలిపటాల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఎవరి గాలిపటం ఎక్కువ ఎత్తుకు ఎగురుతుందో, ఎవరి పతంగ్ ఎక్కువసేపు ఆకాశంలో నిలుస్తుందో అన్న ఉత్సాహం చిన్నారుల్లో రెట్టింపు అవుతుంది. మరోవైపు పెద్దలకు ఇవి బాల్యస్మృతులను తలపించే సంబరంగా మారుతున్నాయి.

# ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారం



కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని పాత రిమ్స్ ఆవరణంలోని జోనల్ మలేరియా కార్యాలయంలో యునైటెడ్ మెడికల్ హెల్త్ యూనియన్ సిఐటియు అనుబంధం డైరీ ఆవిష్కరణ మంగళవారం జరిగింది మ.ఈ కార్యక్రమానికి మలేరియా జోనల్ ఆఫీసర్ డాక్టర్ అలెగ్జాండర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ వైద్యరంగంలో పనిచేస్తున్న ఉద్యోగ సమస్యలు పరిష్కారం కోసం సమస్యల పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఒంటరిగా కాకుండా అన్ని సంఘాలు కలుపుకొని పోరాటం చేస్తే ఫలితం ఉంటుంది అని అన్నారు ఉద్యోగులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నిత్య పూజయా ఎన్జీవో జిల్లా కార్యదర్శి మహ్మద్ హుస్సేన్, ఓబులేష్ ,సుబ్బరామయ్య, నర్సింహారెడ్డి, మోహన్ ,నాగరాజు ,రాధ ,చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడం చాలా ఆనందం

## విజయవంతంగా ముగిసిన పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

## - ప్రథమ, ద్వితీయ విజేతలుగా నిలిచిన కావులపల్లి, కోటపల్లి టీమ్ లు

## ఎఎంసి చైర్మన్ పురం రామమ్మూర్తి, డైరెక్టర్లు కలప రవి, గోళ్ల కిషోర్ నాయుడు



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరులో పిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. హోరాహోరీగా జరిగిన క్రికెట్ ఆట పోటీలలో 14 టీములు పాల్గొనగా ప్రథమ స్థానం కావులపల్లి శ్రీహరి టీమ్ విన్నర్ గా నిలిచింది. రన్నర్ గా కోటపల్లికి చెందిన చైతన్య టీమ్ నిలిచింది. విజేతలకు ప్రథమ బహుమతి.. లు.20 వేలును పీలేరు ఎఎంసి చైర్మన్ పురం రామమూర్తి, డైరెక్టర్లు కిషోర్ నాయుడు, కలప రవి లు అందించారు. ద్వితీయ బహుమతి రు.15 వేలను కోటపల్లి యల్లంపల్లి శ్రీనాథ రెడ్డి, నారే సతీష్ రెడ్డి లు అందించారు. ఆర్గనైజర్ చైతన్య, రెడ్డి, శ్రీ హరి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఇలాంటి క్రీడలను నిర్వహించుకోవడం తమ వంతు బాధ్యత అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన మా డెంటల్ హాస్పిటల్ అధినేత మరియు డాక్టర్ టి.భానుప్రకాష్ రెడ్డి, శశి ఆర్థో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బి శశిభూషణ్ రెడ్డి లకు క్రీడాకారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించాలి

## -కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి విన్నపం

## -వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ లో నూతనంగా నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్ అధికారులను కోరారు. మంగళవారం ఆయన పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసి ఈ విషయంపై చర్చించారు. రైల్వే గేటు అటువైపు ఉన్న ప్రజలు అటు ఇటు నడిచేందుకు వీలుగా గత ప్రభుత్వం లో రైల్వే శాఖ బ్రిడ్జి నిర్మించడం జరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కృషి మేరకు ఈ పని సాధ్యమైందని అన్నారు. రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి అయినప్పటికీ ఏ కారణం చేతనో రైల్వే అధికారులు దీనిని ఇంకా ప్రారంభించడం లేదు. ఈ నేపథ్యంలో అధికారులకు విజ్ఞప్తి చేయటంతో పాటు ఎంపీ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. అధికారులతో చర్చించి వెంటనే ప్రారంభోత్సవం జరిగేలా చూస్తామని ఎంపీ అవినాష్ రెడ్డి హామీ ఇచ్చినట్లు మాడిశెట్టి శివ తెలిపారు.

# ఘనంగా పుత్తా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు



కమలాపురం మేజర్ న్యూస్ : టిడిపి యువ నాయకుడు పుత్త లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మంగళవారం పుత్తా, లక్ష్మిరెడ్డి జన్మదినం సందర్భంగా మాచిరెడ్డి పల్లె గ్రామంలో ఆయన స్వగృహమునందు టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన కేక్ కట్ చేసి అభిమానులు పంచిపెట్టారు ఈ సందర్భంగా కొండాయపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి తన అనుచరులతో వెళ్లి పుత్త లక్ష్మి రెడ్డికి శాలవా పూలమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా పెద్దచెప్పలి గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నామాల రఘునాథ్ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన యువత మాచి రెడ్డి పల్లె గ్రామంలోని పుత్తా లక్ష్మి రెడ్డి స్వగృహానికి వెళ్లి పూలమాలలు శాలబాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్ జీ.వి పల్లవికి పదోన్నతి

## - మదనపల్లి మున్సిపల్ రెవిన్యూ అధికారిగా నియామకం



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోటమున్సిపల్ కమిషనర్ జీ.వి పల్లవికి పదోన్నతి లభించింది.గతంలో పులివెందుల మున్సిపల్ గ్రేడ్-3 మేనేజరుగా విధులు నిర్వహిస్తున్న ఆమెకు గ్రేడ్ 2 మున్సిపాలిటీ ఆర్.ఓగా పదోన్నతి కల్పించింది.అనంతరం బి.కొత్తకోట మున్సిపల్ కమిషనరుగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు.పదోతన్నతు లలో భాగంగా మదనపల్లి మున్సిపల్ రెవిన్యూ అధికారిణిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.15 రోజుల్లోపు విధుల్లోకి చేరాలని అసిస్టెంట్ డైరెక్టర్ సంపత్ కుమార్ ఆదేశాలు జారీచేసింది.పదోన్నతి పొందిన మున్సిపల్ కమిషనర్ జి.వి.పల్లవికి నగర పంచాయతీ అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి పాతచట్టాన్ని కొనసాగించాలి

## - 18 నుండి సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ ఉపాధి ప్రచారం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని రద్దు చేసి విబి జీ - రాంజీ పథకాన్ని తీసుకురావడానికి నిరసనంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇంటింటికీ ఉపాధి పేరుతో జరిగే కార్యక్రమం జయప్రదం చేయాలని,14వ తేదీన భోగిమంటల్లో విబిజీ - రాంజీ చట్టం కాపీలను దగ్ధం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పనిదినాలు పెంపు పేరుతో గతంలో ఉన్న చట్టాన్ని మార్చామని చెబుతున్నారని,దీనికి చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు.వామపక్షాలుగా తాము 200 పనిదినాలు కల్పించాలని డిమాండు చేస్తున్నామని,వాస్తవంగా ఇప్పుడు 50 పనిదినాలు కూడా ఉండటం లేదని తెలిపారు.రూ.304 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఉన్నా ఇప్పుడు కనీసం రూ.220 కూడా రావడం లేదని,వాటిని మెరుగుపర్చాల్సింది పోయి చట్టాన్ని రద్దు చేశారని విమర్శించారు.దీనికి వ్యతిరేకంగా జనవరి 18 నుండి 21 వరకూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం ఆధ్వర్యాన ఇంటింటికీ ఉపాధి పేరుతో ప్రజలను చైతన్యం చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ కరపత్రం ఇవ్వడంతోపాటు అధికారులకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం స్పందించకపోతే జాతీయస్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.వ్యవసాయ కార్మికులు,పేదరైతులు,చేతివృత్తిదారులు వాస్తవాలను గుర్తించి సిపిఎం చేస్తున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన నిస్సార్ అహమ్మద్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : తెలుగువారికి నూతన శోభను నింపే మూడు రోజుల పండుగ సంక్రాంతి అని,భోగి,సంక్రాంతి మరియు కనుమ పండుగ సందర్భంగా పెద్దాయన,మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ శుభాకాంక్షలు తెలియజేశారు.పుంగనూరు నియోజకవర్గం,సదుం మండలం,యర్రాతివారిపల్లిలో మాజీ మంత్రి నివాసానికి వెళ్ళి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అబశ్రీశ్రీఇందులో భాగంగా ప్రస్తుత మదనపల్లె రాజకీయాలు,తాజా పరిస్థితులపై పెద్దాయనకు నిస్సార్ అహమ్మద్ వివరించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో చేపడుతున్న వైసిపి కార్యక్రమాలను మాజీ మంత్రికి వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారన్నారు.ఆయన వెంట వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవిరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** సంక్రాం తి సంబరాలు నేడు ఉదయం 5:30 నుండి 11 వరకు పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. కూటమి పార్టీల కుటుంబ సభ్యులు అందరితో కలిసి సంక్రాంతి మొదటి పండుగ భోగి పం డుగను వైభవంగా జరుపుకోవడం తో పాటు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు, కూటమి పార్టీల నా యకులు, కార్యకర్తలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అందరికీ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజీలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్ తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే సంక్రాంతి పండుగ విశిష్టతను సంప్రదాయాలను తెలియపరిచారు అలాగే విద్యార్థినులు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి పండుగ ఉట్టిపడేటట్లు నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఉమర్, యాసిన్, విక్రమ్, మహేష్, వెంకట్, వంశీ, తరుణ్, ప్రేమమ్మ, యజ్ఞా, అనూష, చాను, ముజమిల్ విఘ్నేష్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానం నందు మంగళవారం నంద్యాల కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ నిర్వహించిన క్రికెట్, పుట్ బాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ సంక్రాంతి క్రీడా సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రొద్దుటూరు యూత్ క్లబ్ యూనియన్ అధ్యక్షులు మార్తల సుధాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఎస్ జబీబుల్లా, శ్రీ అగస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, యువనాయకుడు బచ్చల ప్రతాప్, కౌన్సిలర్ జిలాన్, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్, పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, చెన్న కృష్ణా రెడ్డి, నాగేంద్ర, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారు ద్విచక్ర వాహనం ఢీ ఒకరు మృతి





**కేవిపల్లి, మేజర్‌న్యూస్ :** నూతన కాలువ పంచాయతీ సి కె ఆర్ పల్లి గ్రామం మృతుడు అస్లాం (28) , తీవ్రంగా గాయపడిన వ్యక్తి మున్నా (27 ఇద్దరిదీ కేవీ పల్లి మండలం వీరిద్దరూ పీలేరు నుంచి నూతన కాలువ వెళుతూ మార్గం మధ్యలోనే పొంతల చెరువు క్రాస్ సమీపంలో లారీ నీ ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. అస్లాం ఘటనా స్థలంలోని మృతి చెందాడు. మున్నాకు పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రెఫర్ చేశారు.

# మూడు రోజుల సంక్రాంతి.. తెలుగువారికే ప్రత్యేకం

## నేడు భోగితో ప్రారంభం కానున్న సంక్రాంతి సంబరాలు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** తెలుగవారికి సంక్రాంతి, తమిళులకు పొంగల్ పేరు ఏదైనా పండుగ ఒకటే. మకర రాశిలో సూర్యుడు ప్రవేశించే కాలాన్ని ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణించిన సనాతన హైందవ సంస్కృతిలో ప్రకృతి పరిశీలన, దాని ప్రభావాల అధ్యయనం కనిపిస్తాయి. దీనికి ముందు వెనుక కాలాన్ని పుణ్యతమమని ధార్మిక గ్రంథలు వివరిస్తున్నాయి. మంచి పనికి కాలంతో పనిలేదనే సిద్ధాంతాన్ని పక్కనబెడితే, కొన్ని కాలాల్లో మంచి పనులకు సానుకూలమైన పరిస్థితి ఉంటుంది. పవిత్రమైన, శాస్త్రోక్త సత్కర్మలకు ఈ పుణ్యకాలం ప్రధానమైందని ఆగమాలు విశదీకరిస్తున్నాయి. శుద్ధికి, సిద్ధికి శీఘ్ర ఫలకారిగా అనుకూలించే సమయం. దేశమంతటా ఈ పర్వదినానికి ప్రాముఖ్యమున్నా, ఆచరించే పద్ధతుల్లో మాత్రం భిన్నత్వం కనిపిస్తుంది.

**తిల సంక్రాంతి**

తిల సంక్రాంతిగా కొన్నిచోట్ల వ్యవహరించే ఈ పర్వంలో నువ్వుల్ని దేవతలకు నివేదించి, పదార్థాల్లో ప్రసాదాల్లో వినియోగిస్తారు. అంతే కాదు తెల్ల నువ్వుల్ని, మధుర పదార్థాలను పంచుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకునే సంప్రదాయం ఉంది. వ్యవసాయ ప్రధానమైన మనదేశంలో పంటలు చేతికొచ్చే కాలం ఇది. సంపదను, ఆనందాన్ని కుటుంబంతో, సమాజంతో పంచుకుని సంతోషించే వేడుకలు ఎంతో సందడి చేస్తాయి. ఆధ్యాత్మికతతోపాటు మానవ సత్సంబంధాల సౌహార్దమూ పండుగల సత్సంప్రదాయాల్లో కలిసి ఉంటుంది.

**భోగభాగ్యాల భోగి**

సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబరాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం. ఎలాగంటే పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే కాల సమయం. ఈ రోజు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలలో పనికిరాని బట్టలు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం ప్రారంభం అవుతుంది. మనలో ఉన్న బద్ధకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడు తలంపులను ఈ భోగి మంటలలో వేసి ఈ రోజు నుంచి కొత్త సంతోషం, ఆప్యాయతలతో కూడుకుని ఉన్న జీవితాన్ని ప్రారంభిస్తున్నామని ఆత్మారామునికి మాట.. ఇచ్చి భవగత్ సన్నిధిలో నిశ్చయ సంకల్పం చేసుకోవడం జరుగుతుంది.

**సంబరాల పండుగ సంక్రాంతి**

సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబరాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం. ఎలాగంటే పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే కాల సమయం. ఈ రోజు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలలో పనికిరాని బట్టలు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం ప్రారంభం అవుతుంది. మనలో ఉన్న బద్ధకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడు తలంపులను ఈ భోగి మంటలలో వేసి ఈ రోజు నుంచి కొత్త సంతోషం, ఆప్యాయతలతో కూడుకుని ఉన్న జీవితాన్ని ప్రారంభిస్తున్నామని ఆత్మారామునికి మాట.. ఇచ్చి భవగత్ సన్నిధిలో నిశ్చయ సంకల్పం చేసుకోవడం జరుగుతుంది.

**పశువుల పండుగ కనుమ**

కనుమ పండుగను ఆంధ్రా రాయల సీమ ప్రాంతాల్లో రైతులు ఘనంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రైతులు తమ పాడి పశువులను, దొడ్లను శుభ్రంగా కడిగి, పూల తోరణాలు కట్టి మామిడి తోరణాలతో అలంకరించి పశువులకు సైతం కుంకుమ బొట్లు పెట్టి మెడలో పూల దండలు వేసి వాటి ప్రత్యేకమైన దాణాను అందచేస్తారు. గోపూజ నిర్వహిస్తారు. పంట చేల వద్ద కొంత మంది రైతులు రేగాకు , ఎముక, జిల్లేడు ఆకులను ఉంచి ఉదయాన్నే ఇంట్లో వండిన పులాగాన్ని పంటలపై చల్లడం పూర్వకాలం నుండి వస్తున్న ఆచారం. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఆంధ్రా ప్రాంతంలో మూడు రోజులు జరుపుకుంటే తెలంగాణ ప్రాంతంలో మాత్రం ఒకటి , రెండు రోజులే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

ప్రొద్దుటూరులో సంక్రాంతి

సంక్రాంతి సందర్భంగా నేడు భోగిమంటలు, భోగి పండ్లతో సంక్రాంతి ని ఆహ్వానించడంతో పాటు విష్ణు ఆలయాలలో గోదా, రంగనాథ స్వామి కళ్యాణం, సంక్రాంతి సందర్భంగా పట్టణంలోని అన్ని ఆలయాలలో విశేష పూజలు, కనుమ రోజున బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వేట మహోత్సవం నిర్వహించనున్నారు.

## ప్రొద్దుటూరు కు చెందిన మోరే వెంకట సాహిత్య జాతీయ వేదికపై ఘనత



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన మోరే వెంకట సాహిత్య జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా భారతీయ యువ పార్లమెంట్ 2026లో ఘనవిజయం సాధించారు. దేశ వ్యాప్తంగా ఎంపికైన ప్రతినిధుల మధ్య సాహిత్య ఆంధ్రప్రదేశ్ తరపున ఆకట్టుకునే ప్రసంగం చేసి, "మహిళల భద్రత" అనే అంశంపై తన దృక్పథన్ని ప్రతిపాదించారు. భారత మాజీ కేబినెట్ మంత్రి స్మృతి జూబిన్ ఇరానీ గారు, ఇతర కేంద్ర మంత్రులు, ప్రతిష్ఠాత్మక డెలిగేట్లు హాజరైన ఈ వేదికపై సాహిత్య ప్రసంగం ప్రశంసల వర్షం కురిపించింది. తన స్ఫూర్తిదాయక ఆలోచనలు, నిశితమైన పరిశీలనతో ఆమె ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేదికలో ఆమె న్యాయ ం న్యాయ వ్యవహారాల మంత్రిత్వ శాఖను ప్రతినిధ్యం వహించే గౌరవం దక్కించుకున్నారు. అంతేకాదు, భారతీయ యువ పార్లమెంట్ 2026 బ్రాండ్ అంబాసడర్‌గా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశవ్యాప్తంగా టాప్ 5 రాష్ట్రాల్లో స్థానం పొందడం సాహిత్య ప్రదర్శనకే ప్రతిఫలమని నిర్వాహకులు అభినందించారు. "ప్రతీ మహిళ భయంలేని భవిష్యత్తు కోసం చట్టం కేవలం పుస్తకాల్లో కాకుండా, ప్రజల మనసుల్లో ఉండాలి" అని సాహిత్య తన ప్రసంగంలో పేర్కొంది. సాహిత్య ప్రస్తుతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందుతున్నారు. అంకితభావం, ప్రతిభ, ప్రజాభిముఖ ఆలోచనలతో జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన ఆమె, యువతకు ఆదర్శంగా నిలిచారు.

# సంక్రాంతి చాలా ప్రాముఖ్యమైంది



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** భోగి, సంక్రాంతి, కనుమ పండగలకు మూల కారణం సూర్యుడు. కష్టపడి పంటలను ఇంటికి తెచ్చుకునే వాతావరణం, చలి తీవ్రరూపం దాల్చే సమయం ఎందుకనగా సూర్యుడు దక్షణాయనం నుండి ఉత్తరాయణం లోకి అడుగుపెట్టే ముందు రోజు చలి తీవ్రరూపం దాల్చుతుంది. చలినుండి తప్పించుకునేందుకు భగ భగ మండే మంటలతో రోజును మొదలు పెట్టి ఇంటికి చేర్చిన పంటలతో పిండి వంటలు చేసుకుని బోగంగా భోగిని జరుపుకుంటారు. సూర్యుడు దక్షిణాయనం నుండి ఉత్తరాయణం లోకి మకర రాశిలో సంక్రమణం చెందడం వలన మనం ఈ రోజును మకర సంక్రాంతిగా జరుపుకుంటాము. మన వంశానికి మూలమైన మనకోసం కష్టపడి మంచి భవిష్యత్తును అందించి పరమపదించిన పెద్దవారికి గౌరవ సూచకంగా ఈ రోజును పెద్దల పండుగగా కూడా జరుపుకుంటాము. హిందూ సంప్రదాయంలో మనుషులకే కాకుండా పశుజాతికి ప్రాముఖ్యం దక్కేలా పంటలు కోయగా మిగిలిన పశుగ్రాసాన్ని పశువులకు అందించి పశువుల సాయానికి గౌరవంగా వాటిని పూజించటం ద్వారా వాటి ప్రాముఖ్యత భవిష్యత్తు తరాలకు అందించి ఇలా ఈ సృష్టిలో ప్రతిదీ ఈశ్వర స్వరూపమనే ఒక ఐక్యతను తీసుకొచ్చి జీవన విధానాన్ని సాగిస్తున్న హిందువులకు ఈ భోగి, సంక్రాంతి, కనుమ చాలా ప్రాముఖ్యమైన పండగలు .

## అందరి సమస్యలను పరిష్కరిస్తా కడప ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పులివెందుల, మైదుకూరులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పులివెందుల , మైదుకూరులో సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల వినుతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎవరు కూడా అధైర్య పడవద్దని అందరి సమస్యలను పరిష్కరించి అన్ని విధాల మిమ్ములను ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందులనియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు, పాల్గొన్నారు

## ఎన్టీఆర్ కాలనీకి రోడ్డు మార్గం సుగుమం అయ్యేనా....

**- రైతులతో సమావేశం**

**మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేష ఫణి**



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని వై జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహ సముదాయాలకు సంబంధించిన రోడ్డు ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం రైతుల నుండి ఉచితంగా ఆశిస్తోంది. ప్రొద్దుటూరు రోడ్డు ప్రధాన రహదారి వద్ద నుండి కాలనీలోకి వెళ్లేందుకు వీలుగా అవసరమైన సుమారు 70 సెంట్లు స్థలాన్ని రైతులు ఇవ్వగలిగితే ప్రయోజనం ఉంటుందని సదరు స్థలంలో 30 అడుగుల వెడల్పు రోడ్డు ఐదు అడుగుల స్థలంలో మురుగు కాలువలను ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. మంగళవారం సంబంధిత రైతులతో మున్సిపల్ చైర్మన్ ఏం హర్షవర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శేష ఫణి సమావేశమయ్యారు. సర్వే నెంబరు 89 నుండి 94 వరకు 90 సెంట్లు స్థలం అవసరమవుతుందని రైతులు ఉచితంగా ఇచ్చేందుకు ముందుకు రావాలని వారు వినతి చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాన్ని వారం రోజుల్లో తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిఓ రమణారెడ్డి, టీపీబివో ప్రదీప్ కుమార్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన జడ్పిటిసి**



పులివెందుల మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పులివెందుల జెడ్పిటిసి సభ్యురాలు లతా రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరా లను కృష్ణ దేవాలయం సమీపంలో ముగ్గుల పోటీలు ని జడ్పిటిసి సభ్యురాలు మా రెడ్డి లతా రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఆమె ముగ్గుల పోటీలను ప్రారంభించి, వాటిని తిలకించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

## భోగి మంటలు- భారతీయ జీవనశైలికి చిహ్నాలు

**- వ్యవసాయానికి పునాది - కొత్త ఆలోచనలకు నాంది**

**- చెడు అలవాట్లకూ, నిర్లక్ష్యానికీ అగ్నిపరీక్ష**



వేముల మేజర్ న్యూస్: సంక్రాంతి పర్వదినానికి ముందు రోజు జరుపుకునే భోగి పండుగ మన భారతీయ జీవన శైలికి అర్థం పడుతుంది. అంతే కాదు కొత్త ఆలోచనలకు నాంది పలుకుతుంది. వ్యవసాయానికి పునాది అని పెద్దలు చెబుతున్నారు. భోగి పండుగను మనం ఏటా ఉత్సవంగా జరుపుకుంటున్నాం. కానీ భోగి మంటల అర్థాన్ని నిజంగా ఆచరిస్తున్నామా? పాత పనికిరాని వస్తువులను అగ్నికి ఆహుతి చేయడం మాత్రమే కాదు పాత ఆలోచనలను, సామాజిక లోపాలను కూడా విడిచిపెట్టాలన్న సంకేతమే భోగి. వ్యవసాయానికి పునాది అయిన ఈ పండుగ రైతు జీవితంతో ముడిపడి ఉంది. ఖరీఫ్ పంట చేతికొచ్చిన ఆనందంలో భూమికి కృతజ్ఞత చెప్పే రోజు భోగి. కానీ అదే సమయంలో రైతు సంక్షోభం మాత్రం ఇంకా మంటలకే ఆహుతవుతోంది. పండుగలు వస్తున్నా రైతు జీవితంలో వెలుగు మాత్రం ఇంకా దూరంగానే ఉంది. భోగి మంటలు సంప్రదాయమా? ప్రమాదమా? భోగి పేరుతో రబ్బరు, ప్లాస్టిక్, విషపూరిత వ్యర్థాలను కాల్చడం సమాజానికి ముప్పుగా మారుతోంది. సంప్రదాయాన్ని పరిరక్షించాలి గానీ, ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టకూడదు. భోగి మంటల వేడిలో సంస్కృతి కాలిపోతుందా? లేక అవగాహన పెరగాలా? అనే ప్రశ్న నేటి సమాజం ముందు నిలుస్తోంది. ముగ్గుల అందరా లోపలి ఖాళీ ఇళ్ల ముందు ముగ్గులు మెరిసిపోతున్నాయి. పిల్లలపై భోగి పళ్ళు పోసి ఆశీర్వదిస్తున్నారు. కానీ అదే పిల్లల భవిష్యత్తుపై మన బాధ్యత ఎంత? విద్య, ఆరోగ్యం, భద్రతలపై పండుగ రోజుల్లో అయినా మన ఆలోచనలు మేల్కొనాలనే సందేశమే భోగి ఇవ్వాల్సిన అసలైన పాఠం. పండుగల్లోనూ బాధ్యత కావాలి పండుగలు ఆనందం కోసమే. కానీ ఆ ఆనందం సమాజానికి భారంగా మారకూడదు. భోగి మంటలతో పాటు అజాగ్రత్త, నిర్లక్ష్యం, స్వార్థం కూడా కాలిపోవాలి. అప్పుడే భోగి పండుగకు నిజమైన అర్థం దక్కుతుంది. భోగి మార్పుకు నాంది కావాలి ఈ భోగి మనకు ఒక్క సందేశమే ఇవ్వాలి. పాత వస్తువులే కాదు పాత తప్పుల్ని కూడా విడిచిపెట్టాలి. అప్పుడే సంక్రాంతి పండుగలు నిజంగా సమాజానికి కొత్త వెలుగును తీసుకొస్తాయి.

## ఆధ్యాత్మికతలో సామాజిక సేవలు చేయడం అభినందనీయం

**అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర**



కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని 48వ డివిజన్, కృపా కాలనీలో వెలసిన 'న్యూ నేటివ్ కృపా ప్రార్థన మందిరం' ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ ల ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కే.రాకేష్ చంద్ర హాజరయ్యారు. దైవ వర్తమానికులు కే.జె.ఎస్ బాబురావు మాట్లాడుతూ హృదయమే దేవుని నిజమైన ఆలయమని ప్రతి ఒక్కరు చెడును విసర్జించి సన్మార్గంలో నడవాలన్నారు. నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర మాట్లాడుతూ కృపా కాలనీ, బుడగజంగం కాలనీ లలో కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా పాస్టర్ మహేష్ కుటుంబం చేస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలను అభినందించారు. సమాజంలో శాంతి, సోదరభావం నెలకొల్పడంలో ప్రార్థన మందిరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండి, తోటివారికి సహాయం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన భక్తి గీతాల ఆల్బమ్‌ను విడుదల చేసి, కేక్ కట్ చేశారు. అధికారుల కొరకు ప్రజలందరికీ క్షేమం కొరకు పాస్టర్ పి.మహేష్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరు పొందుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ మీన, ఎలక్ట్రికల్ డిఈ మధులత, అనిల్, డాక్టర్లు డి.బి.గుర్రప్ప, ఎస్.సుధ మాణిక్యం, పాస్టర్లు థమస్, రవిబాబు, మల్లెం విజయ భాస్కర్, శామ్యూల్ బాబు, పి.శ్రీనివాసులు, ఆనంద్, అబ్రహం, రవితేజ, పుష్పరాజ్, జాన్సన్, ప్రభాకర్, బుడగజంగం నాయకులు డి.శ్రీరాములు, ధూపం రాజు, చిత్తారి రామయ్య, విశ్వాసులు కీర్తన, మాదేవి, ఈశ్వరయ్య, సువర్ణ, లీలావతి పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

**ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి**




కమలాపురం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యామసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . మంగళవారం కమలాపురం లో ఎపిటిఎఫ్ కమలాపురం మండల సర్వసభ్య సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అధికారం చేపట్టి ఎడాదిన్నర పూర్తయినా అమలు చేయకుండా సాచివేతదోరణి అవలంబిస్తొందన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సీ,సకాలంలో డిఎలను,అన్నిరకాల బకాయిలను చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం అమలుచేయడంలో జాప్యం చేస్తోందన్నారు. 2023 జులై నుంచి 12వ పిఆర్సీ అమలులోకి రావాల్సివున్నప్పటికి కనీసం 12వ పిఆర్సీ కమీషన్ ను కూడా నియమించలేదన్నారు. పిఆర్సీ కమీషన్ ను నియమించి వెంటనే 30% శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. జులై 2024 నుంచి ఇప్పటి వరకు మూడు విడతల బకాయిలను చెల్లించాల్సివుందన్నారు. సరెండరు లీవు బిల్లులను ట్రెజరీలకు సమర్పించి మూడు సంవత్సరాలైనా ఇంతవరకు డబ్బులను చెల్లించలేదన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు రావాల్సిన 11వ పిఆర్సీ బకాయిలను ,కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సిపియస్ ఉద్యోగులకు పెన్షనర్లకు కరువుబత్యం బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. రాష్టప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు చెల్లించాల్సిన దాదాపు ముఫై వేల కోట్ల రూపాయల బకాయిలను ఎప్పుడు ఏవిదంగా చెల్లిస్తారో స్వష్టం చేయాలన్నారు. ఇన్ సర్వీసు టీచర్లను టెట్ నుంచి మినహాయింపునివ్వాలన్నారు. బోధనేతర కార్యక్రమాలనుంచి టీచర్లను మినహాయించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. టీచర్ల ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా, అధ్యక్ష, ప్రధానకార్యదర్సులు ఖాదర్ బాషా,శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి,కమలాపురం మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్సులు అబ్దుల్ సత్తార్, చంద్రాఓబుళ. రెడ్డి, మండల గౌరవ అధ్యక్షుడు మాధవ్ జిల్లాకార్యదర్సులు మునివర్ధన్ కుమార్, శ్రీనివాసులు, జిల్లాకౌన్సిలర్లు అబ్దుల్ సలాం, సాంబశివుడు, జాకీర్, మధుసూదన రెడ్డి, రాంచంద్రారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి ప్రతీకలు... పండుగలు



రాజంపేట,మేజర్ న్యూస్; భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు పండుగలు ప్రతీకలుగా నిలుస్తాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. టీటీడీ దేవాలయాల్లో ప్రతినిత్యం ధార్మికోపన్యాసాలు అనే కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం సాయంత్రం తాళ్లపాకలోని చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీ సుదర్శన చక్రతాళ్వార్ మందిరంలో ధార్మికోపన్యాసం గావించారు. ఈ సందర్భంగా భోగి పండుగ విశిష్టతను గురించి ఆయన భక్తులకు వివరించారు. భోగభాగ్యములను ఇచ్చే పండుగ భోగి పండుగ అని, ధనుర్మాసానికి చివరి రోజున గోదాదేవి కళ్యాణంతో దక్షిణాయనం పూర్తయి సంక్రాంతితో ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుందని ఆయన సోదాహరణంగా వివరించారు. తాళ్లపాక టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ డాక్టర్ టి. గోపి బాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరేష్ స్వామి, విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ సంఘ కార్యకర్త మల్లె వెంకట సుబ్బయ్యకు ఘన సన్మానం



చెన్నూరు మేజర్‌న్యూస్: ఆర్ఎస్ఎస్ సంఘ కార్యకర్త మల్లె వెంకట సుబ్బయ్యను బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించిన సందర్భంగా చెన్నూరులో మంగళవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చెన్నూరులోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాల తరపున కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్లె వెంకట సుబ్బయ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ సేవలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ నియామకం ఆయన నిరంతర సేవలకు దక్కిన గుర్తింపుగా నిలుస్తుందన్నారు. బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా రాష్ట్రంలోని బెస్త సామాజిక వర్గ అభివృద్ధికి ఆయన మరింత అంకితభావంతో పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్త నిత్యపూజయ్యతో పాటు పలువురు మల్లె వెంకట సుబ్బయ్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## 3 లక్షల విలువైన పరికరాలు జిల్లా ప్రభుత్వాసుపత్రికి వితరణ చేసిన ఐడీబీఐ బ్యాంకు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలో వున్న జిల్లా ప్రభుత్వాసుపత్రికి మంగళవారం ఐడీబీఐ బ్యాంకు కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ క్రింద దాదాపు 3 లక్షల విలువ చేసే ఫ్రిడ్జ్, ఛైర్లు, స్కానింగ్ మిషన్, తదితర పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి ఎక్కువగా పేద, మధ్య తరగతి ప్రజలు విచ్చేస్తారని, వారి గురించి ఆలోచించి ఐడీబీఐ బ్యాంకు వారు ఈ సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ పరికరాలు అన్ని రకాలుగా ప్రయోజనకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న ఆచారాలు

## గంగిరెద్దులు ఆడట్లేదు.... హరిదాసులు పాడట్లేదు కనిపించని సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు కొరవడిన ఆసక్తి



వీరబల్లి మేజర్ న్యూస్ : ప్రస్తుత హైటెక్ యుగంలో దశాబ్దాల కిందటి ఆచారాలు రానురాను కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. సాంస్కృతికంగా వస్తున్న పండుగల్లో అనేక మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో సంక్రాంతి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. గతంతో పోలిస్తే ఇప్పుడు పండుగలు చేసుకోవడంలో అనేక విధాలుగా మార్పులొచ్చాయి. రెండు మూడు దశాబ్దాల కిందట సంక్రాంతికి పది, పదిహేను రోజులకు ముందే ఇండ్ల ఎదుట హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దులు వచ్చి సందడి చేసేవి. ఈ క్రమంలో రైతుల కుటుంబాలలో వర్షాకాలంలో పండిన పంటలు చేతికొచ్చి ఇంటికి చేరేవి. హరిదాసులకు, గంగిరెద్దుల వారికి కొంత దానం చేయడం ఆనవాయితీగా ఉండేది. అదేవిధంగా మూడు రోజులు పాటు సంక్రాంతి పండుగను జరుపుకునే వారు. ప్రస్తుతం ఇప్పుడు ఆ పండుగను ఒక్కరోజు చేసుకోవడమే కష్టంగా మారింది. కాగా ప్రభుత్వం మాత్రం పాఠశాలలు, కళాశాలలకు మినిమమ్ వారం నుండి పది రోజుల వరకు సంక్రాంతి పండుగ సెలవులు ఇస్తుంది. ఈ క్రమంలో గతంలో ఎంత చలి ఉన్నా లెక్కచేయకుండా తెల్లవారుజామునే మహిళలు లేచి ఇంటి ముందు కల్లాపు చల్లి వివిధ రంగులతో ముగ్గులు వేసి అలకరించేవారు. అందులో గొబ్బెమ్మలను పెట్టేవారు. ఇప్పుడు అంతా యంత్రాలే చేస్తున్నాయి. చిన్న చిన్న పరికరాల్లో ముగ్గు పోసి తిప్పేస్తే రకరకాల ముగ్గులు వాకిళ్లలో దర్శనమిస్తున్నాయి. గంగిరెద్దులు కూడా కనుమరుగయ్యాయి. పదిహేను రోజుల ముందు నుంచే తెల్లవారు జామున పాడే హరిదాసుల కీర్తనలు వినిపించడం లేదు. కరువు కాటలతో మారుతున్న జీవన సంస్కృతి దీనికి నిదర్శనమని చెప్పాలి. మనుషుల్లో వచ్చిన మార్పులు సంక్రాంతి పండుగను కనుమరుగు చేసే విధంగా ప్రస్తుత పరిస్థితి నెలకొంది. సంవత్సరంలో మొదటవచ్చే పండుగ సంక్రాంతి, పండుగను ముచ్చటగా మూడు రోజులు నిర్వహించుకుంటారు. మొదటిరోజు ఈనెల 13న భోగి, రెండోరోజు 14న మకర సంక్రాంతి, మూడో రోజు 15 వ తేదీన కనుమలుగా చేసుకుంటారు. భోగి రోజు తెల్లవారుజామునే నిద్రలేచి ఆ ముందు రోజే సమకూర్చుకున్న పాత తట్టలు, బుట్టలు, చాట, పొరక ఇతర పనికిరాని వస్తువులను ఒక్కొక్కటిగా కూడళ్ల వద్దకు తీసుకొచ్చి భోగిమంటలు వేసేవారు. ఇక్కడ అంతా చుట్టూ చేరి చలి కాచుకుంటూ కబుర్లు చెప్పుకునే వారు. ప్రస్తుతం అలాంటి దృశ్యం అరకొరగా తప్పితే ఎక్కడా కనబడదు. పండుగను సాయంత్రం సమయాల్లో చిన్న పిల్లలకు జడలు వేయడం సంక్రాంతిలో భాగం. అలాగే గంగిరెద్దును ఆడించి రైతులను మెప్పించి బహుమతులను పొందుతారు. పిల్లలు గాలి పటాలు ఎగరవేస్తూ ఆనంద డోలికల్లో మునిగిపోతారు. ప్రతీ రోజు ఇంటి ముందు ఉదయం, సాయంత్రం రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి లక్ష్మికి రోజుకో తీరుగా స్వాగతం పలుకుతుంటారు. ఇప్పటికీ తెలుగిళ్లలో సంక్రాంతి పండుగ చూడముచ్చటైన పండుగే. ఇది ధాన్యలక్ష్మి ఇంటికొచ్చే పండుగ, అంటే ఓ పక్క ఏరుకవా.. మరో పక్క 'డూడూ బసవన్న. దొడ్డదొరండీ బసవన్న.. అయ్యగారికి.. అమ్మగారికీ దణ్ణం పెట్టు..' అంటూ ఇంటింటికీ బసవన్నల రాక.. 'శ్రీరమారమణ గోవిందో హరి' అంటే అంత గొంతెత్తి ఆలపించే హరిదాసుల సందడి.. ఇలా సంక్రాంతి పండుగంటే సర్వశోభాయమానం అనిపిస్తుంది. ప్రతి చిన్నా పెద్ద కులమతాలకు అనుగుణంగా జరుపుకుంటారు. "ఇదంతా గతమే.. ఇప్పుడు ఈ స్థాయిలో పండుగలు పెద్దగా కనిపించడం లేదు. అన్ని పండుగల్లో వస్తున్న ఆధునిక విష సంస్కృతి ప్రభావం ఈ పండుగలోనూ దర్శన మిస్తుంది. నాడు వాడే దారాలు, పతంగులు లేవు. అన్ని హైటెక్ పతంగులు, మాంజాలే.. వాటితో మంచి కంటే చెడే ఎక్కువ. అధిక పదునుతో ఉండే మంజాలతో పతంగులు ఎగుర వేయడం పిల్లల చేతులకు ప్రమాదమే. నాడు మైదానాల్లో ఎగరేసే గాలిపటాలను ఇప్పుడు బంగ్లాలపై నుండి ఎగుర వేస్తుండడంతో ప్రమాదాలకు దారితీస్తున్నాయి. గొబ్బెమ్మలు లేవు... రంగురంగుల ముత్యాల ముగ్గులు లేవు. ఇలా సాగితే రానున్న రోజుల్లో సంక్రాంతి శోభ గా ఏర్పడుతుందేమో! ఏదిఏమైనా ప్రతి ఒక్కరూ కూడా సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, ఆచారాలను పాటిస్తూ ఈనాటి హైటెక్ యుగంలో వాటికి జీవం పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పక తప్పదు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు




కడప క్రైమ్ మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటిల్లిపాది సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా భోగి, మకర సంక్రాంతి, కనుమలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు మున్సిపాలిటీలోని కడప రోడ్డు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా సంక్రాంతి ఉత్సవాలలో పురస్కరించుకొని కబడ్డీ పోటీలు నిర్వహించుతున్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన కబడి క్రీడ పోటీల్లో మొత్తం 20 టీం జట్టు పాల్గొన్నాయి. మంగళవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో మైదుకూరు పురపాలక పరిధి గొల్లపల్లె రాయల్ టీం జట్టు విజేతగా నిలవగా, కాజీపేట కు చెందిన టీం సెవెన్ జట్టు రన్నర్ గా, దువ్వూరికి చెందిన భాష టీం జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. విజేతలకు వరుసగా 20 వేలు, 10 వేలు ,5 వేలు నగదు బహుమతిగా దాత మాచనూరు చంద్ర అందజేశారు. అనంతరం యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర అన్నారు. మాచనూరు చంద్ర ను, ఉపాధ్యాయులు ఏపీ శ్రీనివాసులను నిర్వాహకులు సన్మానించారు .

## గెలుపే లక్ష్యంగా పని చేయండి



వేంపల్లె మేజర్ న్యూస్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ బిటెక్ రవి సూచించారు. మంగళవారం బిటెక్ రవి నివాస గృహంలో టిడిపి నేత మొండోడు గౌస్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ బలోపేతం, కార్యకర్తల సమిష్టి తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. అలాగే వేంపల్లె మండలాభివృద్ధిలో తమ వంతుగా కృషి చేయాలని బిటెక్ రవి పలు సలహాలు సూచనలు చేశారు. అంతేకాకుండా ఎవైనా ప్రజా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మొండోడు గౌస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని, అధిష్టాన ఆదేశాల మేరకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో సంక్రాంతి సంబరాలు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలం గుడిపాడు సెక్టార్ లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ గుడిపాడు సెక్టార్ సూపర్వైజర్ సౌజన్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని మూడవ అంగన్వాడి కేంద్రం నందు భోగిపల్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలో అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. పిల్లలతో చాలా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు సచివాలయ మహిళా పోలీస్ శ్రీ రూప, అంగన్వాడి టీచర్ రమాదేవి , ఆయా పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ప్రముఖ రాజకీయ విశ్లేషకునితో వేణుగోపాల్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, సీనియర్ న్యాయవాది జీవిరెడ్డిని తెలుగుదేశం పార్టీకి చెందిన యువనేత వేణుగోపాల్ రెడ్డి కలిశారు. మంగళవారం హైదరాబాద్ లోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు. అలాగే భవిష్యత్ లో రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడారు. అనంతరం జీవి రెడ్డికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం కలగాలని ఆకాంక్షించారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

### ఎస్ఐప్రణయ్ కుమార్ రెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: గ్రామాల్లో శాంతి భద్రతలు పరిరక్షణ దేయంగా పనిచేస్తామనిఎస్ఐజి, ప్రణయ్ కుమార్ రెడ్డి అన్నారు మంగళవారం రాజుపాళెం పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టారు ఆయన ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు ప్రజల సమస్యలను సత్వరం పరిష్కారం చేస్తామన్నారు ఎక్కడే గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని తెలిపారు అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక చర్యలు ఉంటాయన్నారు సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తత అవసరమన్నారు నూతనంగా ఎస్ఐ గాబాధ్యతలు చేపట్టిన ప్రణయ్ కుమార్ రెడ్డికి పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న కె,వెంకటరమణ మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు

## జూదంపై పోలీసుల మెరుపు దాడి

### ఆరుగురు జూదరులు అరెస్ట్ - ఎస్సై శివ నాగిరెడ్డి..

వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చెరువుకింద పల్లి గ్రామ శివారులోని కంపచెట్ల వద్ద జూదం ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు అప్రమత్తమయ్యారు, మంగళవారం వల్లూరు ఎస్సై శివనాగిరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు, ఈ దాడిలో జూదం ఆడుతున్న ఆరు మందిని పోలీసులు పట్టుకున్నారు, వారి వద్ద నుంచి రూ.5,220 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శివనాగిరెడ్డి హెచ్చరించారు..

## విశ్వనాథ రెడ్డి మొదటి వర్ధంతికీ వికలాంగులకు అన్నదాన కార్యక్రమం



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని లింగాల గ్రామానికి చెందిన అలవలపాటి విశ్వనాథ రెడ్డి మొదటి వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. విశ్వనాథ రెడ్డి భార్య రోశమ్మ, కుమారుడు శివ శంకర్ రెడ్డి, కుమార్తె అమరావతి కలిసి లింగాలలోని దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం నందు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని, సేవా కార్యక్రమం ద్వారా ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో వరి పంట పరిశీలన

### మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి



కమలాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మీరాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి,ఎం.సరస్వతి నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు వరి లో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రధాన పొలంలో వరి నాటేటప్పుడు రెండు నుంచి మూడు మొక్కలు పై పైన నాటుకోవాలని తెలిపారు అదే విధంగా ప్రతి 2 మీటర్ల కి కాలి బాటలు తీయాలని తెలియజేశారు. సిఫారసు చేసిన నత్రజనిని మూడు సమభాగాలుగా మొదటిసారి నాటటానికి ముందు రెండవసారి పిలక దశలో మూడవసారి అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలని తెలిపారు. పొటాషులు సగభాగాన్ని మొదటి దఫలో మిగతా సగాన్ని అంకరం ఏర్పడే దశలో వేసుకోవాలి ప్రధాన పొలంలో కలుపు నివారణకు నాట్లు వేసిన మూడు ఐదు రోజులలోపు పల్చగా నీరు పెట్టి ఎకరానికి ఒకటి పాయింట్ రెండు ఐదు లీటర్ల బుటాక్లోర్ లేదా లేదా 4 ఎశ్రీ ప్రిటిల్లా క్లోర్ లేదా బెంసల్ఫ్యూరాన్ మిథైల్ ం ప్రీటిల్ల క్లోర్ గుళికలు నాలుగు కిలోల చొప్పున సమానంగా పడేలాగా ఒక ఎకరానికి 20 నుంచి 25 కిలోల ఇసుకతో కలిపి చల్లుకోవాలి. ప్రతి మూడు పంటలకి ఒకసారి 20 కిలోలు జింక్ సల్ఫేట్ ఒక ఎకరాకి, వేసుకోవాలి. ఎకరానికి 20 చొప్పున తెలుపు పసుపు మరియు నీలం రంగు జిగురు కట్టలను మరియు 4 నుంచి 8 వరకు లింగాకర్షకు బుట్టలను అమర్చుకోవాలని తద్వారా దోమ మరియు కాండం తొలుచు పురుగు ఆకుముడత పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చని అదేవిధంగా నివారణకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పావని మరియు రైతులు పాల్గొన్నారు

## సర్వ శ్రేయ నిధికి దాత విరాళం



రాజుపాళెం,మేజర్ న్యూస్: త్రేతాయుగంనాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయ పునః నిర్మాణంలో భాగంగా సర్వ శ్రేయ నిధికి మంగళవారం నంద్యాల జిల్లా అహెూబిలం కు చెందిన దేవస్థానం రామ భూపాల్ రూ 25,101 వేలు అందజేశారు శ్రీ సంజీవరాయ స్వామి ధ్యాన మందిరంలో దాతపేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులుస్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు ఆలయ పునః నిర్మాణంలో భాగస్వామ్యం కావడం దైవానుగ్రహంఅని వేద పండితులు వేద ఆశీర్వాదం చేశారు

## ద్విచక్ర వాహనము, లారీ ఢి ఇద్దరు పరిస్థితి విషమం





కలకడ మేజర్ న్యూస్: పీలేరు రాయచోటి మార్గం మధ్యలో లో పొంతల చెరువు క్రాసు వద్ద ఎదురుగా వస్తున్నటువంటి లారీని బుల్లెట్టు ద్విచక్ర వాహనం ఢీ కొట్టి పక్కనే వెళుతున్నటువంటి షిఫ్ట్ కారుపై పడగా ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నది. పక్కన వెళ్తున్న వాహన చోదకులు దీనిని గుర్తించి 108కు స్థానిక పోలీస్ వారికి తెలియజేయడం జరిగినది. విషమంగా ఉన్న క్షేత్రగత్తులను 108 లో స్థానిక పీలేరు ప్రభుత్వ హాస్పిటల్కు తీసుకెళ్లడం జరిగినది.

## ప్రముఖ గుండె వైద్యనిపుణులు డాక్టర్ రెడ్డి బాషాకు అరుదైన గౌరవం

### - ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్ 2026 అవార్డుకు ఎంపిక

### మంత్రి సత్య కుమార్ చేతుల మీదుగా ప్రదానం




మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రెడ్డి బాషాకు అరుదైన గౌరవం దక్కింది.టైమ్స్ ఆఫ్ ఇండియా వారి ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్ – 2026 అవార్డుకు ఎంపిక చేశారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఆదివారం విజయవాడలో ఈ అవార్డును రెడ్డి బాషా అందుకున్నారు. మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు,రాయచోటి నియోజకవర్గాలతోపాటు కర్ణాటక రాష్ట్రం నుండి గుండె నొప్పితో వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేస్తున్నారు.తీవ్రమైన గుండె నొప్పి వ్యాధిగ్రస్తులను సైతం తన వైద్యం ద్వారా ప్రాణాలను కాపాడుతున్నారు.బెంగళూరు,చెన్నై,హైదరాబాద్,తిరుపతి వంటి నగరాలకు వెళ్లకుండా తన వైద్యశాలలోనే గుండె వ్యాధిగ్రస్తులకు డాక్టర్ రెడ్డి బాషా చికిత్స అందిస్తున్నారు.ఈయన డాక్టర్ వృత్తిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్ – 2026 అవార్డుకు ఎంపిక చేసింది.ప్రతిష్టాత్మమైన అవార్డు అందుకున్న డాక్టర్ రెడ్డి భాషను బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,విజయభారతి స్కూల్ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,నాయకులు ఆకుల కృష్ణమూర్తి,డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,బర్నేపల్లి రవికుమార్,రాజ్ భవన్ రాజాలు అభినందించారు.



## ధూప దీప నైవేద్యాలకు అర్చకులకు పది వేలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయం నకు దీప దూప నైవేద్యం కింద అర్చకులు హరి ప్రసాద్ శర్మకు ప్రభుత్వం నుంచి ప్రతి నెల రూ. 10వేలు మంజూరు చేస్తూ జీవో జారీ అయ్యాయి ఈమేర సింహాద్రి పురంలో మంగళవారం జరిగిన కార్యక్రమం లో అర్చకులు హరి ప్రసాదు కు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రారెడ్డి. బీటేక్ రవి. చేతుల మీదుగా రూ.10 వేల నగదును అందజేశారు ఈ సంద ర్భంగా ఆయన మాటలాడుతూ భక్తులకు ఆలయ అర్చకులు అందుబాటులో ఉండి పూజలు నిర్వ హించాలన్నారు కార్య క్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వర రెడ్డి జయరామిరెడ్డి ఉసేన్ పీరా ఓబుల రెడ్డి మీసేవ లక్ష్మీనారాయ రెడ్డి, జంగం పల్లి అర్చకులు పవన్ కుమార్ పోరుమామిళ్ల అర్చకులు రాధాకృష్ణా రావ్ తదితరులు పాల్గొన్నారు.

## హరిలోరంగ హరి... మరి హరిదాసులు ఏరి..?

### మాయమవుతున్న హరినామ సంకీర్తన



**వేముల, మేజర్‌న్యూస్:** ఒకప్పుడు సంక్రాంతి పండుగ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది హరిదాసులే. తెల్లవారుజామున మొదలుకొని పండుగ ముగిసే వరకు హరినామ సంకీర్తనతో ఊరు ఊరు తిరుగుతూ, భక్తి సందేశాన్ని ప్రజల చెంతకు చేర్చేవారు. హరిలోరంగ హరి అంటూ మారుమ్రోగే వారి గానం సంక్రాంతికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేది. హరిదాసుల జీవితం హరినామ స్మరణతోనే ముడిపడి ఉండేది. గ్రామాల్లో ప్రతి ఇంటి ముంగిట ఆగి కీర్తనలు ఆలపిస్తూ, భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను ప్రజల్లో నాటేవారు. ఈ సంప్రదాయంలో ఆదిభట్ల హరి నారాయణ వంటి హరి దాసులు విశేష ఖ్యాతిని సొంతం చేసుకున్నారు. వారి గానం అనేక మందిని భక్తి మార్గంలో నడిపింది. అయితే కాలగమనంలో ఈ సంప్రదాయం కనుమరుగవుతోంది. సాంకేతికత విస్తరించడంతో భక్తి కూడా డిజిటల్ తెరలకే పరిమితమైంది. మొబైల్ ఫోన్లు, స్పీకర్లు, రికార్డెడ్ భజనలు అందుబాటులోకి రావడంతో జీవంత హరినామ సంకీర్తనకు ఆదరణ తగ్గింది. ఫలితంగా హరిదా సులు నెమ్మదిగా ప్రజల కళ్లకు కనిపించకుండా పోయారు. నేడు సంక్రాంతి పండుగకు రంగులు, ర్యాలీలు, వినోద కార్యక్రమాలు ఉన్నప్పటికీ హరిదాసుల స్వరాలు మాత్రం వినిపించడం లేదు. ఒకప్పుడు పండుగకు ప్రాణం పోసిన ఈ సంప్రదాయం ఇప్పుడు జ్ఞాపకాలకే పరిమితమవుతోంది. హరిదాసులు కేవలం గాయకులు కాదూ వారు సంస్కృతికి కాపలాదారులు. వారి కీర్తనలు మళ్లీ గ్రామాల గల్లీల్లో మారుమోగాలంటే, ఈ సంప్రదాయాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజానిదే. లేకపోతే హరిలోరంగ హరి అన్న నినాదం పుస్తకాలకే పరిమితమయ్యే ప్రమాదం ఉంది.

## ముందస్తు సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న టిడిపి మహిళా నాయకురాలు మెట్టుపల్లి అనురాధమ్మ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక సంజీవనగర్‌లో టిడిపి నాయకుడు కేశేపల్లి నాగరాజు ఆధ్వ ర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఆటలు, ముగ్గుల పోటీల కార్యక్ర మాలలో మంగళవారం టిడిపి మహిళా నాయకురాలు మెట్టుపల్లి అనురాధమ్మ పాల్గొని పలువురికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి యూ నియన్ నాయకురాలు బోగా శివకళ్యాణి, స్థానిక వార్డు సభ్యులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భోగ భాగ్యాలిచ్చే భోగి పండుగ

### ఈ పండుగ విశిష్టత ఇదీ - నేడు భోగి పండుగ సందర్భంగా



ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్: భోగికి ముందు తర్వాత చలిమంటలుగా పిలిచే వాటిని ఆరోజు మాత్రం భోగి మంటలు అంటారు. దక్షిణాయంలోని వర్షాలకు,చలికి దేహంలో పెరిగిన వాత లక్షణాలు, అనారోగ్యాలు నువ్వుల నూనెతో, మూలిక గుణాలు గల కట్టెలు, కంపలతో కాగిన నీళ్లతో అభ్యంగన స్నానం చేస్తే తొలగుతాయనేది పూర్వీకుల విశ్వాసం. ఆరోగ్యం, నూతనోత్సాహం ఉత్తరాయణం వైపు నడిపిస్తుంది. భోగిమంటల్లో ఇంత అంతరార్థం ఉంది. దీన్నిబట్టే ఈ పండుగ ప్రాధాన్యత గ్రహించాలి. ఏడాది పొడవునా ఎన్నో పండగలు జరుపుకుంటాం. ప్రతి పండుగకు ఏదో ఒక నేపథ్యం ఉంటుంది. కానీ భోగి అరుదైన స్వతంత్రం ఉన్న పండుగ. భోగి అనే పేరులోని ఎంతో అంతరార్థం ఉంది. ఇది ఏ దేవుడిని, దేవతను సూచించదు. మరి భోగి అనే పేరు ఎందుకు వచ్చింది..? ఎలా వచ్చిందో తెలుసుకుందాం..

**రాజ భోగాలు...**

భోగములు అంటే సుఖములను అనుభవించేవాడు భోగి. తెలుగు నేల వ్యవసాయ ప్రధానమైనది. ఏడాది పొడవునా కష్టపడిన రైతు పండిన పంటతో ఆనందంగా ఇంటికి వచ్చి భార్యా పిల్లలు, బంధుమిత్రులతో రాజభాగాలను అనుభవించే పండుగ గనక దీన్ని భోగి అంటారు. దక్షిణాయానాం చివర రోజు ఇది. ఆనాడు ఐహికమైన, భౌతికమైన సుఖాలను భోగాలను అందరితో పంచుకోవాలి. పండిన పంటలను పనివారికి, హరిదాసులకు, యాచకులకు, పశుపక్షాదులకు వితరణ చేయడం రాజభోగం. సంపదను పదిమందికి త్యాగం చేయడం భోగం తానొక్కడే తినడం రోగం. అనే సత్యాన్ని తెలిపేదే భోగి పండుగ. మరునాటి ఉత్తరాయాణంలో ఆధ్యాత్మిక, పరమార్థక చింతనలో ప్రధానమైన త్యాగగుణాన్ని భోగి అందిస్తుంది. అన్ని లోహాలను బంగారంగా మార్చే పరుషవేదిని తయారు చేయడానికి వేమన తన స్నేహితులతో చాలా ప్రయోగాలు చేసి వైఫల్యాలు ఎదుర్కొన్నాడు. చివరికి విజయం లభించి మేలిమి బంగారం తయారయ్యేసరికి వైరాగ్యం వచ్చి యోగి అయ్యాడు. అదే భోగి పండుగ రహస్యం.

**పురుషులకు పండుగభోగం**

పాత బట్టలను పేదలకు పంచాలి.. పాడైపోయిన పాత వస్తువులను తగలబెట్టి అందరూ అందులో చలిమంట కాసుకుంటూ ఆనందించాలి. వేడి నీళ్లు పెట్టుకుని తలంటూ పోసుకోవాలి. బంధాలే దుఃఖాలకు కారణమని తెలుసుకోవాలి. ఎండిపోయిన చెట్టు కొమ్మలను విరిస్తే రాబోయే వసంతానికి కొత్త కొమ్మలు వస్తాయి. గత వర్షాకాలంలో మొలసిన కలుపు మొక్కలను తగలబెడితే నేల శుభ్రమవుతుంది. చలికి పెరిగిన దోమలు భోగిమంట పొగ, మంటలతో తగ్గిపోతాయి.

**గొబ్బెమ్మలను సాగనంపే భోగం**

ఆవు పేడ మనకెంతో పూజనీయంగా, ఆరోగ్యకరంగా ఉపయోగపడుతుంది. దాంతో ధనుర్మాసం నెల రోజులు గొబ్బెమ్మలు పెట్టి పూలతో అలంకరించి పూజిస్తారు. పిడకలపై ఆవుపాలతో కొత్త బియ్యంతో పొంగలి వండుతారు. భోగి పండుగనాడు సాయంకాలం సంధిగొబ్బెమ్మెలను పెట్టి పూజిస్తారు. పాటలు పాడి కోరికలు కోరుకుంటారు. పెద్ద ముత్తైదువులకు వాయినాలు, గొబ్బెమ్మలను గోపికలుగా భావిస్తారు. తల్లికి ప్రత్యామ్నాయంగా గోమాత చెప్పబడింది. తల్లిపాలు లేని పిల్లలకు ఆవుపాలే దిక్కు. భోగినాడు గోదా శ్రీ రంగనాదుల కళ్యాణం జరిగింది. ధనుర్మాసం నెల రోజులు ఆమె గోపికా భక్తితో పాటలు పాడింది. ఇల్లు పాడిపంటలతో వర్ధిల్లడానికి గోపికల వలే ప్రార్థించి గొబ్బబ్బలను సాగనంపడమే భోగి పండుగలో స్త్రీల పాత్ర.

**పిల్లలకు ఆరోగ్య భోగం**

భోగి పళ్ళు, బొమ్మల కొలువులు కూడా ఈ పండుగకు ప్రధానమైనవి. రేగి పండ్లు చిన్నపిల్లల తలపై పోసి పేరాంటం జరుపుతారు. రేగి పండుగను ఆర్కఫలం అంటారు. సూర్యునికి ప్రతినిధిగా సౌరశక్తిని, జ్ఞానాన్ని ,ఆరోగ్యాన్ని ఇచ్చే శక్తి రేగి పండ్లకు ఉంది. ఉత్తరాయాణం లో రాబోతున్న మొదటి చాంద్ర మానమాసం మాఘమాసం. ఇది సూర్యారాధనాల కాలం. చిన్న పిల్లలకు రేగుపండ్లు తలపై పోయడం వలన వాటి స్పర్శ వారికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. సూర్యుడు ఆశీస్సులను అందిస్తున్నట్లు అవుతుంది. భోగినాడు బొమ్మల కొలువులకు హారతి ఇస్తారు. పిల్లల్లో సుజనాత్మకతను, పరిశీల విజ్ఞానాన్ని, పరిజ్ఞానాన్ని, నిర్మాణ శాస్త్ర దృష్టిని పెంపొందించే బొమ్మల కొలువలను ఆరోజు ఏర్పాటు చేస్తారు. అందుకే ఇది పిల్లల భోగి పండుగ.

**దంపతులకు ఇంద్రభోగం**

ఇంద్రభోగాలు అన్నిటికంటే గొప్పవి దేవతల రాజుగా స్వర్గంలోనే కాక యజ్ఞయాగాది కర్మకుల లోనూ పెద్ద భాగాన్ని పొందుతారు. భోగి అనే పదానికి ఇంద్రుడే సరిపోడు. తూర్పు దిక్కుకు, మేఘాలకు అధిపతిగా భూమికి వర్షాన్ని ఇచ్చేవాడు ఇంద్రుడే. భోగి పండుగ ఇంద్ర పూజ కోసం ఏర్పడింది. ఉత్తరాయాణం దేవాయణం కాలం కనుక ముందు రోజు దేవతలు అధిపతి అయిన ఇంద్రున్ని పూజించి ప్రసన్నం చేసుకోవాలి. భోగి మంటలు మంత్ర రహితమైన హెూమాలుగా ఇంద్రుడిని ఆరాధించి సంతోష పరచాలి. ఆ మంటలతో నీరు, గాలిలో తేమ ఆవిరిగా మారి పొగతో నింగికి చేరి మేఘాలు ఏర్పడి అనుకూల పరిస్థితుల్లో వర్షాలు కురుస్తాయి. గోదాదేవి రంగనాథుడి కోసం ధనుర్మాసం అంతా చేసిన తపస్సుకు రంగనాథుడు ప్రత్యక్షమై పెళ్లి చేసుకున్నాడు. ఒకరికొకరు ఇష్టపడిన స్త్రీ పురుషులు దంపతులైతే అప్పుడే భోగి అవుతారని ఈ భోగి పండుగ తెలియజేస్తుంది.

# 150 కోట్ల అమృత పథకం పేరుకేనా

### కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ఆవేదన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలో కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తాగునీటి పథకాలు ప్రజలకు ఉపయోగపడకుండా కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇస్లాంపురం ప్రాంతంలో నెలల తరబడి మురికి నీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమృత్ పథకం కింద దాదాపు 150 కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ, ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే 'అమృత' పథకం కానీ, ఇళ్లకు వస్తోంది మాత్రం మురుగు కలిసిన నీరేనని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన ప్రొద్దుటూరు పట్టణంలోని ఇస్లాంపురం ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష వీధి పర్యటన నిర్వహించారు. 12వ, 13వ వార్డులను కలుపుతూ ఉన్న ప్రాంతంలో ప్రజలతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పర్యటన సందర్భంగా అక్కడ నివసిస్తున్న ఓ చిన్నారిని ఇర్ఫాన్ భాష ప్రశ్నించగా, అతను చెప్పిన మాటలు ఆయనను తీవ్రంగా కలిచివేశాయి. కలుషిత నీరు తాగడం వల్ల అనారోగ్యానికి గురై, స్కూల్‌కు వెళ్లాల్సిన వయసులో హాస్పిటల్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆ చిన్నారి చెప్పడంతో, ఇది అత్యంత బాధాకరమైన విషయమని ఇర్ఫాన్ భాష ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఇస్లాంపురం మసీధిలో ఉజు చేసుకునేదానికి కూడా ఈ నీళ్లు దుర్గాందాపూరీతంగా ఉన్నాయని భక్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ఇస్లాంపురం ప్రాంతంలో ఉన్న పైప్‌లైన్ దాదాపు 70 ఏళ్ల కాలం ఐనది అని కానీ దాని 30 ఏళ్ల కాలపరిమితి పూర్తి చేసుకుని పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు. పైప్‌లైన్ ముక్కలు ముక్కలుగా పాడైపోయి, బాత్రూంల నుంచి వచ్చే మురికి నీరు తాగునీటి లైన్లో కలుస్తోందని తెలిపారు. ప్రతి నెల కనీసం 20 నుంచి 25 రోజులు మురికి నీరు ఇళ్లకు వస్తోందని, తాగునీరు అనే పదమే ప్రజలు మర్చిపోయే పరిస్థితి నెలకొని ఉందని మండిపడ్డారు. కోట్ల రూపాయలు ఖర్చు చేశామని పాలకులు గొప్పలు చెప్పుకుం టున్నారని, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని నెలకు లక్షల రూపాయలు చెల్లిస్తు న్నామని చెప్పుకుంటున్నారని, కానీ దాని ఫలితం మాత్రం ప్రజలకు కనిపించడం లేదని ప్రశ్నించారు. 150 కోట్ల అమృత పథకం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకా? లేక కాగితాలపై ఖర్చుల కేనా? అని నిలదీశారు. గత రెండు సంవత్సరాలుగా అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా సమస్య అలాగే కొనసాగుతోందని, ఫోటోలు తీసి వెళ్ల డం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. ఇస్లాంపురం ప్రాంతంలోని తుప్పుపట్టిన ప్రధాన పైప్‌లైన్‌ను పూర్తిగా తొలగించి, నూతన తాగునీటి పైప్‌లైన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేదంటే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందని హెచ్చరించారు.